జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 1 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక :09 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# పరుగులు తీస్తున్న కృష్ణమ్మ



**జూరాల నుంచి 24 క్రస్టు గేట్ల ద్వారా దిగువన ఉన్న శ్రీశైలం వైపు పరుగులు పెడుతున్న కృష్ణమ్మ**

**జూరాల 24 క్రస్టు గేట్ల ఎత్తివేత**

**శ్రీశైలం ప్రాజెక్టులోకి 1.31 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**

ధరూరు/అచ్చంపేట: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. గురువారం రాత్రి 9 గంటల వరకు ప్రాజెక్టుకు 1.04 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. శు క్రవారం రాత్రి 8 గంటల వరకు 1.22 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. కృష్ణానది వరద ప్రవాహాన్ని బట్టి ఉదయం నుంచి క్రమక్రమంగా క్రస్టు గేట్ల సంఖ్యను పెంచుతూ నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు 24 క్రస్టు గేట్లను ఎత్తి స్పిల్‌వే ద్వారా 95, 592 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా మరో 35,502 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.01 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు పీజేపీ అధికారులు తెలిపారు. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు భారీ ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ప్రాజెక్టుకు జూరాల నుంచి స్పిల్‌వే, విద్యుదుత్పత్తి ద్వారా 1,31,094 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 834.40 అడుగులతో 54 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు.

## రాజ్యాంగం కల్పించిన 18 విధులను నిర్వహించడం ప్రతి వార్డ్ మెంబర్ బాధ్యత



తెలంగాణ రాష్ట్ర జనాభాలో సుమారు రెండున్నర కోట్ల మంది 123 మున్సిపలిటీస్ , 12 మున్సిపల్ కార్పొరేషన్స్ పట్టణ ప్రాంతాల్లో నివస్తిస్తున్నారని,ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు తాగునీటి సరఫరాతో పాటుగా పారిశుద్ధ్యం, వీధి దీపాలు,చెరువులు,కుంటలు,మున్సిపల్ స్థలాల రక్షణ, పార్కులు, పచ్చదనం, మార్కెట్ల నిర్వహణ అన్నీ కూడా వార్డు మెంబర్లు చేయాల్సిన విధులని, తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 విధిగా ప్రతి కౌన్సిలర్ పాటించాలని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజిమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జె. శ్రీనివాస రావు అన్నారు. తెలంగాణ మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ వార్డు మెంబర్లకు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్

## వన్ వార్డ్ ఎవరీ డే హైటెక్ సిటీ వార్డులో పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్



సైబరాబాద్ వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ సృజన,ఎమ్మెల్యే గాంధీ,జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్,వివిధ శాఖల విభాగాధిపతులతో కలిసి హైటెక్ సిటీ వార్డు పరిధిలోని మస్తాన్ నగర్ స్లమ్ను సందర్శించి పౌర మౌలిక సదుపాయాలను పరిశీలించి స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ప్రాంతంలోని వివిధ పౌర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి, మౌలిక సదుపాయాలు,ప్రజా సేవల మెరుగుదలకు పలు సూచనలు చేశారు.

# వృద్ధులకు మరింత చేరువగా ఆరోగ్య సేవలు




దేశంలో వృద్ధుల జనాభా ప్రస్తుతం 15 కోట్లను దాటగా, రానున్న దశాబ్దంలో ఈ సంఖ్య మరింత వేగంగా పెరగనున్న నేపథ్యంలో,వృద్ధులకు మరింత సులభమైన, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన,ఆత్మీయ ఆరోగ్య సేవలను అందించేందుకు అస్టర్ హాస్పిటల్స్, కేర్ హాస్పిటల్స్ సంయుక్తంగా ప్రణామ్'పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఆసుపత్రిలో చికిత్సతోనే పరిమితం కాకుండా, వృద్ధులకు నిరంతర ఆరోగ్య సంరక్షణ,మానసిక భరోసా,సంరక్షకులకు సహకారం,ఆరోగ్యకరమైన వృద్ధాప్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్ డా.ప్రియాంక అల,ఐఏఎస్ ముఖ్య అతిథిగా,లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నరసింహరాజు దిచ్‌పల్లి అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ సీఈఓ డా. పవన్ కుమార్, ప్రెసిడెంట్ -- సేల్స్ ఒ మార్కెటింగ్ శలభ్ డాంగ్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వైభవ్ జోషి,చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ డా.అమిత్ సింగ్, రీజినల్ సీఈఓ నీలేశ్ గుప్తా,వైస్ ప్రెసిడెంట్

# పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు పలికిన

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సిపి డాక్టర్ ఎం రమేష్ ఐపీఎస్





**శేరిలింగంపల్లి,జూలై 31 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో, 2026 జూలై 31వ తేదీన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన ఏడుగురు (07) పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.యం. రమేష్, ఐపీఎస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.... పదవీ విరమణ పొందిన అధికారులు తమ సుదీర్ఘ సేవా కాలంలో ప్రజలకు, పోలీస్ శాఖకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణ,ప్రజా సేవ, నేర నియంత్రణతో పాటు శాఖ అభివృద్ధికి వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి సేవాభావానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా,ఆరోగ్యంగా జీవించాలని,తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు,సహచర అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని ఆత్మీయంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) టి. అన్నపూర్ణ, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్ డీసీపీ కె.పుష్ప, డీసీపీ (కార్ హెడ్క్వార్టర్స్) పి.సంజీవ్,ఏడీసీపీ షమీర్,సీఏఓ (అకౌంట్స్)వెంకట్ రెడ్డి, ఏఓ (అడ్మిన్) వై.వి.ఎస్. జ్యోతిర్మణి,ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్,కో-ఆపరేటివ్ సొసైటీ ఇన్‌చార్జి ఎస్ఐ జి.మల్లేశం తదితరులు పాల్గొని విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వన్ వార్డ్ ఎవరీ డే హైటెక్ సిటీ వార్డులో పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్



**శేరిలింగంపల్లి, జూలై 31 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ సృజన,ఎమ్మెల్యే గాంధీ,జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్,వివిధ శాఖల విభాగాధిపతులతో కలిసి హైటెక్ సిటీ వార్డు పరిధిలోని మస్తాన్ నగర్ స్లమ్ను సందర్శించి పౌర మౌలిక సదుపాయాలను పరిశీలించి స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ప్రాంతంలోని వివిధ పౌర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి, మౌలిక సదుపాయాలు,ప్రజా సేవల మెరుగుదలకు పలు సూచనలు చేశారు.సమావేశంలో ప్రధానంగా పాత బోర్‌వెల్లు మరియు విద్యుత్ కనెక్షన్ల మరమ్మతులు, పునరుద్ధరణ, పనిచేయని వీధి దీపాల పునరుద్ధరణ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ తక్కువ నీటి ఒత్తిడి కారణంగా తాగునీటి సరఫరా మెరుగుదల, భూగర్భ మురుగునీటి లీకేజీల వల్ల మురుగునీరు తాగునీటిలో కలిసే సమస్యల పరిష్కారం, అలాగే ప్రభుత్వ భూమిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి అంశాలు చర్చించబడ్డాయి.ప్రస్తావించిన అన్ని సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అవసరమైన చోట ఇతర శాఖలు మరియు సంబంధిత సంస్థలతో సమన్వయం చేసుకొని పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా కమిషనర్, ఉన్నతాధికారులతో తమ సమస్యలను పంచుకునే అవకాశాన్ని కల్పిస్తూ, సంబంధిత శాఖల సమన్వయంతో వాటి సత్వర పరిష్కారానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉంది అని ఆమె తెలిపారు.ౖ

# హయత్‌నగర్‌లో ఘనంగా ప్రారంభమైన స్వస్తిక్ డిజిటల్ కలర్ ల్యాబ్ ఄ స్టూడియో

**హయత్‌నగర్ జూలై 31 (ప్రజాజ్యోతి)**హయత్‌నగర్ విజయవాడ జాతీయ రహదారి బెన్నూరి కాంప్లెక్స్ లో శుక్రవారం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన స్వస్తిక్ డిజిటల్ కలర్ ల్యాబ్ ఄ స్టూడియోను హయత్‌నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు సామ మహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.డిజిటల్ యుగంలో నాణ్యమైన ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, కలర్ ల్యాబ్ సేవలు ప్రజలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అత్యాధునిక పరికరాలతో వినియోగదారులకు వేగవంతమైన, నాణ్యమైన సేవలను అందించేందుకు స్వస్తిక్ డిజిటల్ స్టూడియో కృషి చేయడం అభినందనీయమన్నారు.స్టూడియో నిర్వాహకులు సామ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,పాస్‌పోర్ట్ ఫోటోలు,వివాహ వేడుకలు,శుభకార్యాల ఫోటోగ్రఫీ,వీడియో కవరేజ్,డిజిటల్ ప్రింటింగ్,ఫోటో ఫ్రేమింగ్, ఆల్బమ్ డిజైనింగ్, లామినేషన్ తదితర సేవలను అత్యుత్తమ నాణ్యతతో సరసమైన ధరలకు అందుబాటులో ఉంచామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బండారి భాస్కర్,హయత్ నగర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు గంగని శ్రీనివాస్,తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి భీమిడి మాధవ రెడ్డి, వ్యవస్థాపకులు సత్తార్ పాషా, అశోక్ యాదవ్, భీమ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్ కన్నా, కోశాధికారి చంద్రశేఖర్, పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలలి.



**షాద్‌నగర్, జూలై 31 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ ఉద్యమకారుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ డిమాండ్ల సాధన లక్ష్యంగా సెప్టెంబర్ 16న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల రెండు తరాల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం షాద్‌నగర్ బ్లాక్ ఆఫీస్ ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద స్థానిక ఉద్యమకారులతో కలిసి ఆవిష్కరించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం ఈ శతాబ్దంలోనే అతిపెద్ద ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించిన వేలాది మంది ఉద్యమకారులు నేటికీ సరైన గుర్తింపు, గౌరవం, సంక్షేమ ప్రయోజనాలకు దూరంగా ఉండటం బాధాకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొద్దిమందికే అవకాశాలు లభించాయని, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు, గ్రామీణ స్థాయి ఉద్యమకారులు తగిన గుర్తింపు పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించడం స్వాగతించదగ్గ పరిణామమేనని పేర్కొంటూనే, పోలీసు కేసులు నమోదు కాకపోయినా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అనేక మంది నిజమైన ఉద్యమకారులు గుర్తింపుకు దూరమయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించడం, ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించడం, అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయడం, ఉద్యమకారులకు పింఛన్ మంజూరు చేయడం వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఉద్యమకారులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే సెప్టెంబర్ 16న జరిగే రెండు తరాల అపూర్వ సమ్మేళనానికి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్ దిలీప్ కుమార్, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్, ఓయూ జేఏసీ నేత రహీమ్, విద్యార్థి నేత జాంగారి రవి, ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నడికూడ యాదగిరి యాదవ్, ఆర్ల యాదయ్య యాదవ్, మేకల వెంకటేష్, అదేట్ల రాజు, రవికుమార్ గౌడ్, బీరప్ప, కుడుముల మల్లేష్, మహేందర్, మైలారం విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# పోతరాజు విజయ్ కుమార్‌ను సన్మానించిన రాజా సింగ్



**హైదరాబాద్, జూలై 31 (ప్రజా జ్యోతి) :** గత 33 ఏళ్లుగా బోనాల సందర్భంగా పోతరాజుగా సేవలందిస్తున్న సోమ విజయ్ కుమార్ ముదిరాజ్‌ను ఎమ్మెల్యే టి.రాజా సింగ్ తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపిక, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజా సింగ్ తెలంగాణ సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. సోమ విజయ్ కుమార్ ముదిరాజ్ తనను సన్మానించిన రాజా సింగ్, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డా.రాజ్ నారాయణ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిసిసి రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు కె.రవీందర్, కోఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, మహేష్, సాయిరాం, జగదీష్ చారి, హర్ష యాదవ్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు తప్పనిసరి

**సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్**

**అలాగే గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు**



**కొత్తూర్ జులై 31 (ప్రజా జ్యోతి)** ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను తప్పనిసరిగా నిర్మించుకుని, వాన నీటిని సంరక్షించుకోవాలని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల సిరి కార్యక్రమంలో భాగంగా కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో సర్పంచ్ బాసు నాయక్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను సంరక్షించుకోవాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు.సిద్దాపూర్ గ్రామాన్ని జల సమృద్ధిగా మార్చడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని, వాన నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపించడంతోనే జల సమృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

**బోనాల పండుగ సందర్భంగా వీధిలైట్లు ఏర్పాటు**

కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో ఒకటవ వార్డు సభ్యుడు ఖయ్యూం ఖాన్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా సర్పంచ్ బాసు నాయక్ తో కలిసి వీధిలైట్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్య, గుండమోని నరసింహ,కొమర బెండ మహిపాల్,సభావాత్ వెంకట్,జి శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల్లో చోరీ కేసు ఛేదన 100 గ్రాముల బంగారం రికవరీ




**శేరిలింగంపల్లి జూలై 31 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో నివాసం ఉంటున్న వడ్ల తార ఇంట్లో చోరీకి గురైన 100 గ్రాముల బంగారు ఆభరణాల కేసును పోలీసులు 5 రోజుల్లో ఛేదించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్ల తార సంగారెడ్డిలోని తన కోడలు ప్రెగ్నెంట్ ఉండటంతో ఆస్పత్రికి వెళ్లారు. ఈ సమయంలో ఆమె పిన్ని కూతురు ఇంటికి వచ్చింది.చీర అవసరం ఉండి తీసుకోవడానికి వచ్చిన ఆమె చీరతో పాటు అక్కడ ఉన్న 100 గ్రాముల బంగారాన్ని కూడా తీసుకుని వెళ్లిపోయింది.ఇంటికి వచ్చిన తార బంగారం కనిపించకపోవడంతో ఈ నెల 24న పోలీసులకు ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, అనుమానితులను విచారించి 5 రోజుల్లో నిందితురాలిని గుర్తించారు. విచారణలో వినయ బాను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్న నిందితురాలి నుంచి 100 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుని విచారణలో నేరాన్ని అంగీకరించడంతో ఆమె వద్ద నుంచి 100 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న బంగారాన్ని కోర్టులో ప్రొడ్యూస్ చేసిన అనంతరం బాధితురాలికి అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.

# నాణ్యమైన విద్యను విస్తరించడమే వర్తన లక్ష్యం



**హైదరాబాద్, జూలై 31 (ప్రజా జ్యోతి) :** దేశ వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలకు తోడ్పాటు అందిస్తూ నాణ్యమైన విద్యను విస్తరించడమే వర్తన సంస్థ లక్ష్యమని న్యూ సెయింట్ మరియా హైస్కూల్ వ్యవస్థాపకురాలు ఝాన్సీ రాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ 1998లో స్థాపించిన హైస్కూల్ మూడు గదుల్లో ఎనిమిది మంది విద్యార్థులతో ప్రారంభమై, నేడు హైదరాబాద్ పాతనగరంలో సరసమైన, నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రముఖ విద్యాసంస్థగా ఎదిగిందన్నారు. కోవిడ్-19 సమయంలో వర్తన అందించిన కోవిడ్ ఎక్స్‌ప్రెస్ రుణం, అన్‌లాక్ బ్రిడ్జ్ కంటెంట్ మద్దతుతో విద్యా సేవలను నిరంతరంగా కొనసాగించ గలిగామని తెలిపారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం: బీఆర్ఎస్ నాయకులు

**షాద్‌నగర్, జూలై 31 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల షాద్‌నగర్ బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి. పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా ప్రతినిధిగా, పార్టీ నాయకుడిగా ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి, ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నటరాజన్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నె కవిత నారాయణ, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, గోపాల్, ఎస్పీ శివ, సర్పంచ్ గీత వీరేశం, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, యుగంధర్, జూపల్లి శంకర్, కానుగు అంతయ్య, నంద కిషోర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, మల్లేష్, భువనేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గల్లంతైన బాలయ్య ఆచూకీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,జూలై 31 (ప్రజాజ్యోతి):** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ వద్ద ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు నాలా లో గల్లంతైన వ్యక్తి బాలయ్య(70) ఆచూకీ కోసం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీ లో కొనసాగుతున్న గాలింపు చర్యలో భాగంగా జోనల్ కమిషన్ నారాయణ్ అమిత్ మాలెం పాటి,డీసీ శ్రీనివాస్,డీసీ సేవా ఇస్లావత్, సీఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు,హైడ్రా,పోలీస్,ట్రాఫిక్, ఎన్ డి ఆర్ ఎఫ్ ,లమండలి అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.గల్లంతైన వ్యక్తి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలను వేగవంతం చేయాలని పోలీసు,హైడ్రా,ఎన్ డి ఆర్ ఎఫ్, సిఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులకు పలు సూచనలు.గల్లంతయిన బాలయ్య భార్య ను,కుటుంబసభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... వైశాలి నగర్ రైల్వే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు మ్యాన్ హోల్ బాలయ్య జరిపడటం చాలా బాధారమైన విషయం అని, సంఘటన చాలా దురదృష్టకరం అని, గల్లంతైన వ్యక్తి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలను వేగవంతం చేయాలని పోలీసు, హైడ్రా,ఎన్ డి ఆర్ ఎఫ్,సిఎంసి ఇంజనీరింగ్ విభాగం,జలమండలి అధికారులకు తెలియచేసి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది అని అర్థరాత్రి రెండు గంటల వరకు నాలా ఔట్ లెట్,చెరువు ఇన్ లెట్ ఔట్ లెట్ లను క్షుణ్ణంగా స్వయంగా ప్రత్యక్షంగా దగ్గరుండి పరిశీలించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.గాలింపు చర్యలను ముమ్మరం చేశాం అని,అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, ప్రతి మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు క్షణంగా పరిశీలించడం జరిగినది అని,కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది అని,అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, ఆచూకీ కోసం అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు అని,వేగవంతంగా చేసి ఆచూకీ కనుకుంటామని,ఆచూకీ కోసం శాయశక్తుల కృషి చేస్తున్నామని,ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలను కొనసాగిస్తామని, మరింత ముమ్మరంగా గాలిస్తున్నామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరం తప్పితే బయటకు రాకూడదు అని,అధికారులు కూడా వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,పనులు జరుగుతున్న ప్రాంతాలలో రక్షణ చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యం వహించకూడదు అని పిఎసి చైర్మన్ గాంధీ



తెలియచేశారు.గల్లంతైన వ్యక్తి బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కి ధైర్యంగా ఉండాలని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని,ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహాయం సహకారాలు అందేలా చూస్తానని,తన వంతు సహాయం ఎల్లవేళలో ఉంటుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన 18 విధులను నిర్వహించడం ప్రతి వార్డ్ మెంబర్ బాధ్యత

**-49 మున్సిపాల్టీలకు చెందిన వేయి మంది మున్సిపల్ వార్డ్ మెంబర్ల సమావేశంలో వక్తలు**





**శేరిలింగంపల్లి,జూలై 31 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర జనాభాలో సుమారు రెండున్నర కోట్ల మంది 123 మున్సిపలిటీస్ , 12 మున్సిపల్ కార్పొరేషన్స్ పట్టణ ప్రాంతాల్లో నివస్తిస్తున్నారని,ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు తాగునీటి సరఫరాతో పాటుగా పారిశుద్ధ్యం, వీధి దీపాలు,చెరువులు,కుంటలు,మున్సిపల్ స్థలాల రక్షణ, పార్కులు, పచ్చదనం, మార్కెట్ల నిర్వహణ అన్నీ కూడా వార్డు మెంబర్లు చేయాల్సిన విధులని, తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 విధిగా ప్రతి కౌన్సిలర్ పాటించాలని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజిమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జె. శ్రీనివాస రావు అన్నారు. తెలంగాణ మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ వార్డు మెంబర్లకు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో మూడు విడతలుగా ఇస్తున్న శిక్షణా ముగింపు కార్యక్రమం శుక్రవారం 31 జులై, 2026న జరిగింది.సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైస్వచ్ఛమైన,నీరు,పరిశు భ్రత,వాతావరణం,వ్యర్థాల నిర్వహణ అన్నీ కూడా ప్రజావసరాలని, మున్సిపాలిటీలోని ప్రతి వార్డు అభివృద్ధిలో వార్డుమెంబర్,కృషి,ఉండాలన్నారు.నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజిమెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్,ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా ఎన్విరాన్మెంట్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమం జులై 23, 28, 31 తేదీల్లో మూడు విడతలుగా జరిగింది.135 మునిపాలిటీల వార్డు,మెంబర్లు,ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన,శిక్షణలో,ఆర్మూర్,బోధన్,సూర్యాపేట,కోదాడ,కొడంగల్ ,నారాయణపేట,కల్వకుర్తి,మధిర,కల్లూరు,తాండూర్,వికారాబా ద్, మహబూబాబాద్, జహీరాబాద్, సంగారెడ్డి,గజ్వేల్, జిన్నారం,కాగజ్ నగర్ తదితర 49 మున్సిపాల్టీలకు చెందిన సుమారు వేయి మంది వార్డు మెంబర్లు హాజరైనారు.ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారంగా కౌన్సిలర్ విధులు, బాధ్యతలపై డాక్టర్ కందికొండ శ్రీనివాస్, అమృత్, నగరాభివృద్ధి గురించి పబ్లిక్ హెల్త్ డిప్యూటీ ఇంజనీర్ మోహన్ కుమార్, క్లయిమేట్ చేంజ్ పై ప్రాజెక్టు మేనేజిమెంట్ యూనిట్ రక్షణ, జల్ సంచాయి.జన్,భాగీదారి,లోని,వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు పై జాయిట్ డైరెక్టర్ సంధ్య, అమృత్ పథకంలో భాగంగా వందశాతం నీటి కనెక్షన్లు,హరిత వనాల అభివృద్ధి పై జాయిట్ డైరెక్టర్ వి. మమత,అమృత్ లోని బిల్డ్ నౌ మాస్టర్ ప్లాన్ గురించి టౌన్ ప్లానింగ్ జాయింట్ డైరెక్టర్ ఆర్.శ్రీనివాస రావు తదితరులు మాట్లాడారు.ఈ శిక్షణ కార్యక్రమ సమన్వయ కర్తలుగా అనితా అగర్వాల్, డాక్టర్ వెంకటేష్,నాగ మల్లేశ్వర రావు, ప్రకాష్ వ్యవహరించారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**-శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం**

**అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎడిఫై స్కూల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం**

**పాల్గొన్న శంషాబాద్ టాప్ ఏసిపి నాగభూషణం సిఐ ప్రమోద్ కుమార్**

**రాజేంద్రనగర్, జూలై 31 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని ఎడిఫై ప్రైవేట్ స్కూల్లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శంషాబాద్ ట్రాప్ జేసిబి నాగభూషణం,ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత, జీబ్రా క్రాసింగ్ వినియోగం, హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాల్సిన అవసరం, మైనర్లు వాహనాలు నడపకూడదనే అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు.అలాగే రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న ట్రాఫిక్




నియమాలను తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా తెలియజేసి సమాజంలో రహదారి భద్రతపై అవగాహన పెంచాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోవా టీ20 ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ క్రికెటర్ల సత్తా

**అండర్-16 టోర్నీలో పతకాలు సాధించిన విద్యార్థులు**

**నాథన్ అద్భుత బౌలింగ్‌కు ప్రశంసలు**



**రాజేంద్రనగర్, జూలై 31 (ప్రజా జ్యోతి)** గోవాలో నిర్వహించిన అండర్-16 ఇన్‌ఫెరల్ గోవా టీ20 క్రికెట్ ఛాంపియన్‌షిప్--2026లో తెలంగాణ జట్టు తరఫున పాల్గొన్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విజేతలను ఘనంగా అభినందించింది.
పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ అమర్ ఫ్రాన్సిస్, ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి విద్యార్థులు ప్రతిభ చాటడం గర్వకారణమని అన్నారు. క్రీడల్లో మరింత రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.టోర్నీలో విద్యార్థి ఈ. నాథన్ తన అద్భుత బౌలింగ్‌తో ప్రత్యేక గుర్తింపు పొందాడు. స్థానిక లీగ్ పోటీల్లోనూ వరుసగా రాణిస్తూ జట్టుకు విజయాలు అందిస్తున్నాడు. మహబూబ్‌నగర్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టి అందరి ప్రశంసలు అందుకున్నాడు. అలాగే తొండపల్లి--బ్రదర్స్ అకాడమీ మధ్య జరిగిన మ్యాచ్‌లోనూ 4 వికెట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ అమర్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో క్రీడల్లో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి తమ ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని ఆకాంక్షిస్తూ విజేతలను అభినందించారు.

# ఏఐతో సీఎఫ్ఓలు నాయకులుగా ఎదగాలి

**-ముఖ్యమంత్రి సలహాదారు కె.రామకృష్ణారావు**



హైదరాబాద్, జూలై 31 (ప్రజా జ్యోతి) : ఏఐ, డేటా ఆధారిత నిర్ణయాలు, ముందుచూపుతో సీఎఫ్ఓలు వ్యూహాత్మక నాయకులుగా ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు పిలుపునిచ్చారు. సీఐఐ తెలంగాణ 8వ సీఎఫ్ఓ కాంక్లేవ్‌లో డెలాయిట్ ఇండియా మాజీ చైర్మన్ పి.ఆర్.రమేష్ తోకలసి ఆయన మాట్లాడుతూ సీఎఫ్ఓలు ఏఐ, సుస్థిరతతో దీర్ఘకాలిక విలువ సృష్టించాలని సూచించారు. అంతరాయాలను అవకాశాలుగా మలచే నాయకత్వం అవసరమన్నారు. సీఎఫ్ఓలు దూరదృష్టి, నిరంతర అభ్యాసంతో సంస్థల భవిష్యత్తును నిర్దేశించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ సీఎఫ్ఓ, సీఐఐ తెలంగాణ ఫైనాన్స్, టాక్సేషన్ ప్యానెల్ కన్వీనర్ ఎం.వి.నరసింహం, సిగ్నోడ్ ఇండియా లిమిటెడ్ ఎండీ, సీఐఐ తెలంగాణ వైస్ చైర్మన్ గౌరవ్ మహేశ్వరి, ప్రభుత్వ అధికారులు, సీఎఫ్ఓలు, సీఈఓలు, పరిశ్రమ, విద్యా, విధాన రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026 ఆన్‌లైన్ డిజిటైజేషన్ ప్రక్రియను పరిశీలించిన శ్రీ వికాస్ మహతో



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 31(ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్ -2026) కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న ఆన్‌లైన్ డిజిటైజేషన్ ప్రక్రియను ఎల్బీనగర్ జోన్ కమిషనర్,ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి శ్రీ వికాస్ మహతో శుక్రవారం పరిశీలించారు. వనస్థలిపురం హయత్‌నగర్ సర్కిల్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీలో నిర్వహిస్తున్న డిజిటైజేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన, ఎన్యుమరేషన్ ఫారాల నమోదు,డేటా ఎంట్రీ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడిన ఈఆర్వో శ్రీ వికాస్ మహతో ప్రతి ఓటరు వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వంతో డిజిటైజ్ చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు, డేటా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత ఎన్నికల శాఖ అధికారులు,డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# వృద్ధులకు మరింత చేరువగా ఆరోగ్య సేవలు:

**ప్రణామ్ ప్రారంభించిన అస్టర్, కేర్ హాస్పిటల్స్**

**వ్యక్తిగత ఆరోగ్య సేవలు, సంరక్షకులకు తోడ్పాటు ఆరోగ్యకర వృద్ధాప్యానికి సమగ్ర వేదిక**

**శేరిలింగంపల్లి,జూలై 31 (ప్రజాజ్యోతి):**దేశంలో వృద్ధుల జనాభా ప్రస్తుతం 15 కోట్లను దాటగా, రానున్న దశాబ్దంలో ఈ సంఖ్య మరింత వేగంగా పెరగనున్న నేపథ్యంలో,వృద్ధులకు మరింత సులభమైన, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన,ఆత్మీయ ఆరోగ్య సేవలను అందించేందుకు అస్టర్ హాస్పిటల్స్, కేర్ హాస్పిటల్స్ సంయుక్తంగా ప్రణామ్'పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఆసుపత్రిలో చికిత్సతోనే పరిమితం కాకుండా, వృద్ధులకు నిరంతర ఆరోగ్య సంరక్షణ,మానసిక భరోసా,సంరక్షకులకు సహకారం,ఆరోగ్యకరమైన వృద్ధాప్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఓ జిల్లా మేజిస్ట్రేట్ డా.ప్రియాంక అల,ఐఏఎస్ ముఖ్య అతిథిగా,లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నరసింహరాజు దిచ్‌పల్లి అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ సీఈఓ (ఇండియా-××) డా. పవన్ కుమార్, ప్రెసిడెంట్ -- సేల్స్ ఓ మార్కెటింగ్ శలభ్ డాంగ్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వైభవ్ జోషి,చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ డా.అమిత్ సింగ్, రీజినల్ సీఈఓ నీలేశ్ గుప్తా,వైస్ ప్రెసిడెంట్ -- నర్సింగ్ అడ్మినిస్ట్రేషన్ డా. విన్సీ అశోక్ త్రిభువన్, సీనియర్ వైద్యులు,ఆరోగ్య నిపుణులు, పెద్ద సంఖ్యలో వృద్ధులు పాల్గొన్నారు.తెలంగాణలోని అన్ని కేర్ హాస్పిటల్స్,అస్టర్ హాస్పిటల్స్ ల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.దీంతో అస్టర్ డీఎం క్వాలిటీ కేర్ ఇండియా-×× నెట్‌వర్క్‌లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.అనంతరం దశలవారీగా ఇండియా-×× పరిధిలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నారు.చాలామంది వృద్ధులకు ఆసుపత్రికి రావడమే ఒక పెద్ద సవాలుగా మారుతోంది.వివిధ విభాగాలకు వెళ్లడం, పరీక్షలు చేయించుకోవడం, ఫాలో‌అప్‌లకు హాజరుకావడం,దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి అంశాలు, ముఖ్యంగా ఒంటరిగా నివసించే వారు లేదా సంరక్షకులపై ఆధారపడే వారికి మరింత కష్టంగా మారుతున్నాయి.ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని,ఆసుపత్రికి రాకముందు నుంచి చికిత్స పూర్తైన తర్వాత కూడా ప్రతి దశలో వ్యక్తిగత సహాయాన్ని అందించేలా ప్రణామ్ కార్యక్రమాన్ని రూపొందించారు.సాధారణంగా ఆరోగ్య సభ్యత్వ పథకాలు ఆర్థిక ప్రయోజనాలకే పరిమితమవుతుంటే,ప్రణామ్ మాత్రం వృద్ధుల సమగ్ర సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం.ఇందులో వృద్ధులకు ప్రత్యేక సహాయక సేవలు, ప్రాధాన్య వైద్య సేవలు,సంరక్షకులతో కలిసి వైద్య సంప్రదింపులు,సులభమైన సమాచార వ్యవస్థ, చికిత్స అనంతర ఫాలో‌అప్ సేవలు,ప్రత్యేక ప్రణామ్ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంటాయి. అలాగే చైర్ యోగా,వాకింగ్ గ్రూపులు,హాబీ ఓ క్రియేటివిటీ క్లబ్‌లు, పఠన వేదికలు,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు,సామాజిక భాగస్వామ్య కార్యక్రమాలు ద్వారా ఆరోగ్యకరమైన,చురుకైన వృద్ధాప్యాన్ని ప్రోత్సహించనున్నారు.అదనంగా సభ్యులకు ప్రివెంటివ్ హెల్త్ చెకప్‌లు,ఓపీ సేవలు,ఇన్‌పేషెంట్ సేవలు,ఫార్మసీ సేవలపై ప్రత్యేక ప్రయోజనాలు అందించి,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం,సమయానికి వైద్య సేవలు పొందేలా ప్రోత్సహించనున్నారు.ఈ సందర్భంగా అస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ (ఇండియా-××) సీఈఓ డా.పవన్ కుమార్ మాట్లాడుతూ... ముఖ్యంగా వృద్ధుల విషయంలో ఆరోగ్య సేవలు ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి డిశ్చార్జ్ అయ్యేంత వరకే



పరిమితం కాకూడదు. వయసు పెరిగే కొద్దీ వారికి మంచి వైద్యం మాత్రమే కాదు... భరోసా,మార్గదర్శనం,నిరంతర సహకారం,వారి పరిస్థితిని అర్థం చేసుకునే వ్యవస్థ కూడా అవసరం.ప్రణామ్ ద్వారా మా ఇండియా-×× నెట్‌వర్క్‌లోని ప్రతి అస్టర్,కేర్ హాస్పిటల్స్ ని వృద్ధులకు మరింత అనుకూలంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగు వేస్తున్నాం.ప్రతి వృద్ధుడు తన ఆరోగ్య ప్రయాణంలో గౌరవం,భరోసా,సంపూర్ణ సంరక్షణను అనుభూతి చెందేలా ఒక సమగ్ర వ్యవస్థను నిర్మించడమే మా లక్ష్యం అని అన్నారు.హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఓ జిల్లా మేజిస్ట్రేట్ డా. ప్రియాంక అల, ఐఏఎస్ మాట్లాడుతూ... దేశంలో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వైద్య సేవలు కేవలం అత్యాధునికంగా ఉండటం సరిపోదు.అవి అందుబాటులో ఉండటంతో పాటు మానవీయతతో కూడి ఉండాలి.తెలంగాణ ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. అదే సమయంలో ఆరోగ్య సంస్థలు కూడా సమాన బాధ్యతను తీసుకోవాలి. ప్రణామ్ వంటి కార్యక్రమాలు వృద్ధుల గౌరవం,నిరంతర ఆరోగ్య సంరక్షణ,మానసిక భరోసా,ఆరోగ్యకరమైన వృద్ధాప్యంపై దృష్టి సారించడం ద్వారా ప్రభుత్వ ప్రయత్నాలకు తోడ్పడతాయి.ప్రభుత్వం, ఆరోగ్య సంస్థలు,సమాజం కలిసి పనిచేస్తే వృద్ధుల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడటంతో పాటు వృద్ధులకు అనుకూలమైన సమాజాన్ని నిర్మించవచ్చు అని పేర్కొన్నారు.

# తెలంగాణా ఆంధ్రప్రదేశ్‌లో రెనాఫ్లెక్స్ ఫైబర్ సిమెంట్ బోర్డుల విక్రయాలు

**ఆంధ్రప్రదేశ్‌లోని నాయుడుపేటలో కేవలం 12 నెలల రికార్డు సమయంలో రూ. 350 కోట్లతో నిర్మించిన బిల్డింగ్ మెటీరియల్స్ ప్లాంట్**

**భారతదేశంలో అధునాతన లామినార్ ఫ్లో టెక్నాలజీ పరిచయం**

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పాటు దక్షిణాదిలో అత్యుత్తమ ఫైబర్ సిమెంట్ బోర్డుల అవసరాలు తీర్చే తయారీ కేంద్రం ఇది..**

**శేరిలింగంపల్లి,జూలై 31 (ప్రజాజ్యోతి):** తెలుగు రాష్ట్రాలలో అత్యుత్తమ నాణ్యత కలిగిన బిల్డింగ్ సొల్యూషన్స్ అందించడమే లక్ష్యంగా రెనాకాన్ రెనాఫ్లెక్స్ ఫైబర్ సిమెంట్ బోర్డుల విక్రయాలను అధికారికంగా ప్రారంభించింది.ఈరోడ్‌కు చెందిన రెనాటస్ గ్రూప్‌కు చెందిన ప్రముఖ బిల్డింగ్ మెటీరియల్స్ బ్రాండ్ రెనాకాన్ ఆంధ్రప్రదేశ్‌లోని నాయుడుపేటలో రూ.350 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేసిన ఈ అత్యాధునిక ప్లాంట్‌ను కేవలం 12 నెలల రికార్డు సమయంలో నిర్మించారు.ఇది ఆసియాలోనే అతిపెద్ద సమీకృత ఏఏసీ బ్లాక్స్,ఫైబర్ సిమెంట్ బోర్డ్ తయారీ కేంద్రం. ప్రపంచస్థాయి లామినార్ ఫ్లో టెక్నాలజీ'తో పని చేసే ఈ ప్లాంట్‌లో అత్యుత్తమ నాణ్యత కలిగిన ఏఏసీ బ్లాక్స్, ర్యాపిడ్ వాల్ ప్యానెల్స్, రెనాఫ్లెక్స్ ఫైబర్ సిమెంట్ బోర్డులను తయారు చేస్తారు.ఇవి నివాస, వాణిజ్య,పారిశ్రామిక ప్రాజెక్టులలో వేగవంతమైన,సురక్షితమైన,పర్యావరణ అనుకూల నిర్మాణాలకు ఎంతగానో తోడ్పడతాయి.ఈ సందర్భంగా రెనాటస్ గ్రూప్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్పీ సెల్వసుందరం మాట్లాడుతూ... పరిపూర్ణ బిల్డింగ్ సొల్యూషన్స్ అందించే సంస్థగా ఎదిగే మా ప్రయాణంలో రెనాఫ్లెక్స్ ప్రారంభం ఒక కీలకమైన మైలురాయి అన్నారు.నాయుడుపేటలో మా ఈ పెట్టుబడి ఆంధ్రప్రదేశ్‌ను ఒక వ్యూహాత్మక తయారీ కేంద్రంగా పరిగణిస్తూ మేము ఉంచిన నమ్మకానికి, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,దక్షిణాది మార్కెట్‌లో మౌలిక వసతులు,గృహ నిర్మాణ రంగానికి మద్దతుగా నిలవాలనే మా నిబద్ధతకు నిదర్శనమన్నారు.ప్రపంచస్థాయి లామినార్ ఫ్లో టెక్నాలజీ'ని భారతదేశానికి పరిచయం చేయడం ద్వారా కొత్త తరం నిర్మాణ రంగానికి అవసరమైన బలం, కచ్చితత్వం,మన్నిక, పర్యావరణ అనుకూలత కలిగిన ఫైబర్ సిమెంట్ బోర్డులను అందిస్తున్నామని తెలిపారు.ఏడాదికి 60,000 మెట్రిక్ టన్నుల ఫైబర్ సిమెంట్ బోర్డుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ నాయుడుపేట ప్లాంట్ ద్వారా 1,000 పైగా ప్రత్యక్ష,పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.భారత ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' చొరవకు అనుగుణంగా ఇది స్వదేశీ తయారీ రంగాన్ని మరింత బలోపేతం చేస్తుంది.ఈ ప్లాంట్‌లో టైప్ ఏ (హై డెన్సిటీ),టైప్ బీ ఫైబర్ సిమెంట్ బోర్డులతో పాటు ప్రీమియం ఆర్కిటెక్చరల్, ఫాసాడ్ (ముందు భాగం అలంకరణ),ఇంటీరియర్ డిజైన్ల కోసం 'రెనాఫ్లెక్స్ ఎలిగంటే' డిజైనర్ బోర్డులను తయారు చేస్తున్నారు.ఆధునిక నిర్మాణ అవసరాలకు తగినట్లుగా రూపొందించిన రెనాఫ్లెక్స్ ఫైబర్ సిమెంట్ బోర్డులు వేడి,తేమ,చెదలను తట్టుకునే సామర్థ్యం కలవు.అధిక నిర్మాణ స్థిరత్వం, మృదువైన ఫినిషింగ్,సుదీర్ఘ మన్నికను అందిస్తాయి.ఇవి పార్టిషన్లు, ఫాల్స్ సీలింగ్‌లు, ఫాసాడ్‌లు, తడి ప్రదేశాలు (బాత్‌రూమ్‌లు వంటివి),ప్రిఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలు, మోడ్యులర్ ఇంటీరియర్‌లకు ఎంతో అనువుగా ఉంటాయి. ఇవి తక్కువ నిర్వహణ ఖర్చుతో వేగవంతమైన అమరికకు తోడ్పడటమే కాకుండా,ఐజీబీసీ, జీఆర్ఐహెచ్‌ఏ వంటి గ్రీన్ బిల్డింగ్



(L-R) Mr Venkatesh Pakala, Dy CEO, RENAATUS Procon Pvt Ltd.; Mr Manoj Poosapoan, Joint Managing Director, Renaatus Group; Mr R P Selvasundaram, Chairman and MD, Renaatus Group; & Mr Basto Collins, Sr VP, RENACON Product Pvt Ltd.; during the launch of RENAFLEX Fibre Cement Boards by RENACON in Chennai.

ప్రామాణికాలకు అనుగుణంగా ఉంటాయి.పట్టణాభివృద్ధి, పారిశ్రామిక మౌలిక వసతులు,వాణిజ్య సముదాయాలు,విద్యా సంస్థలు,వైద్య సదుపాయాలు,ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టుల కారణంగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణల్లో వేగంగా విస్తరిస్తున్న నిర్మాణ రంగం నుంచి బలమైన డిమాండ్ వస్తుందని కంపెనీ భావిస్తోంది. రెనాఫ్లెక్స్ ఆధునిక డ్రై-వాల్ నిర్మాణాలకు మద్దతుగా రూపొందించబడింది.ఇది కార్మికుల కొరత సమస్యను పరిష్కరిస్తుంది.వేగవంతమైన ప్రాజెక్టు నిర్వహణకు,మెరుగైన పర్యావరణ అనుకూలతకు దోహదపడుతుంది.రెనాకాన్ ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలపై దృష్టి సారించింది. ఆ తర్వాత దక్షిణ భారతదేశ వ్యాప్తంగా,యూరప్,మధ్యప్రాచ్యం (మిడిల్ ఈస్ట్), ఆఫ్రికా వంటి అంతర్జాతీయ మార్కెట్లకు విస్తరించనుంది.భవిష్యత్తులో ఈ ఎగుమతులు తమ వ్యాపారంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు తెలిపారు.

# ఓటు హక్కుపై ఆటో ప్రచార రథాలతో ఎలిమినేటి విస్తృత అవగాహన

**ఆగస్టు 3తో ముగియనున్న సర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 31(ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియ ఆగస్టు 3తో ముగియనున్న నేపథ్యంలో ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు చేపట్టారు. జీహెచ్ఎంసీ 53,56 డివిజన్ ల బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆటో ప్రచార రథాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీలు, ప్రధాన రహదారులు, కూడళ్లలో ప్రచార రథాలు తిరుగుతూ ఓటరు జాబితాలో పేరు నమోదు,మార్పులు, సవరణలు,చిరునామా మార్పు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాయి.ఆగస్టు 3లోపు సంబంధిత దరఖాస్తులను సమర్పించి ఓటు హక్కును కాపాడుకోవాలని ప్రజలను కోరారు.ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,ప్రతి అర్హత కలిగిన ఓటరు సర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకుని



ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో స్పందించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.!

**మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రాధిక**

**ఇబ్రహీంపట్నం జూలై 31 ప్రజాజ్యోతి:** పర్యావరణ పరిరక్షణలో మొక్కలను నాటి వాటిని సంరక్షించడం అత్యంత కీలకమైన అంశమని, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రాధిక అన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్--1 ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్. రమేష్ నాయకత్వంలో నిర్వహించిన



మొక్కల నాటే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశంలో అటవీ విస్తీర్ణం నానాటికీ తగ్గిపోవడానికి ఆధునిక జీవనశైలి, పట్టణీకరణ ప్రధాన కారణాలని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనడమే కాకుండా, సమాజంలో మొక్కల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ముందుండాలని సూచించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్. రమేష్ మాట్లాడుతూ... తమ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ కోసం తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఒక మొక్క సంరక్షణ బాధ్యతను అప్పగించామని, ఆ మొక్క ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సురేష్, అధ్యాపకులు శ్రీకృష్ణ, డాక్టర్ సి.వి. పవన్ కుమార్, రవికుమార్, నీలిమ, డి.వి. రావు, రచన, రాకేష్ భవాని, మాధవి, కరుణ, సురేష్, ఉదయరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఎంపీడీవో బాల్ రెడ్డి

**-మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**

**కొత్తూర్ జులై 31 (ప్రజా జ్యోతి)** యోధునిగా పనిచేశావు. అంతకుమించి సమాజ వికాసంలో జనం నచ్చిన.. మెచ్చిన మంచి మనసున్న అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ది లెజెండ్ బాల్ రెడ్డి సార్ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా మంచి మనసున్న మహారాజుకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు అని మహబూబ్ నగర్ లో పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు




సమావేశంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కావలి కృష్ణ,సర్పంచ్ గొర్లపల్లి అశోక్, మాజీ సర్పంచ్ రాజ్ నాయక్ ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ కృష్ణమోహన్‌కు ఆయుర్వేద న్యూరో రత్న అవార్డు



**శేరిలింగంపల్లి, జూలై 31 (ప్రజాజ్యోతి):** ఆయుర్వేద న్యూరో,వెన్ను,కీళ్ల వ్యాధుల చికిత్సలో విశేష సేవలందించిన స్వస్తిక్ ఆయుర్వేద వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణమోహన్ మద్దెల ప్రతిష్టాత్మక ఆయుర్వేద న్యూరో రత్న 2026 పురస్కారానికి ఎంపికయ్యారు. ?గురుపూర్ణిమ సందర్భంగా రాజస్థాన్‌లోని కోటాలో ఉన్న ఆయుర్వేద న్యూరో హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి దిగ్గజాలు డాక్టర్ మనోజ్ శర్మ, డాక్టర్ వేణు శర్మల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.శస్త్రచికిత్సలు లేకుండా ప్రాచీన ఆయుర్వేద పద్ధతులతో వేలాది మందికి ఉపశమనం కలిగించినందుకు గాను ఆయనకు ఈ గౌరవం దక్కింది. కాగా,దక్షిణ భారతదేశం నుంచి ఈ పురస్కారాన్ని అందుకున్న ఏకైక వైద్యుడు డాక్టర్ కృష్ణమోహన్ కావడం విశేషం.ఈ సందర్భంగా ఆయనకు పలువురు వైద్య ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# కార్ ఫ్రాగ్రన్స్ విభాగంలోకి అడుగుపెట్టిన ఓడోనిల్

**హైదరాబాద్, జూలై 31 (ప్రజా జ్యోతి) :** డాబర్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన ఎయిర్ ఫ్రెష్నర్ బ్రాండ్ ఓడోనిల్ కార్ ఫ్రాగ్రన్స్ విభాగంలోకి ప్రవేశిస్తూ ఓషన్ బ్రీజ్, రూబీ మిస్ట్ వేరియంట్లను విడుదల చేసినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ హోం కేర్ మార్కెటింగ్ హెడ్ వైభవ్ రాథీ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో




పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 45 రోజుల వరకు నిలిచే సువాసన, ఫ్రాగ్రన్స్ రెగ్యులేటర్, యాంటీ స్మోక్ టెక్నాలజీ వంటి ఫీచర్లతో ఈ ఉత్పత్తులు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. 8 మిల్లీలీటర్ల సింగిల్ ప్యాక్ ధర రూ.99 కాగా, సింగిల్, వ్యాల్యూ ప్యాక్‌లలో ఈ ఉత్పత్తులు ప్రముఖ ఈ-కామర్స్, క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, మోడ్రన్ ట్రేడ్ అవుట్‌లెట్లు, రిటైల్ స్టోర్లలో లభ్యమవుతాయని వెల్లడించారు.

# చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాతృమూర్తి రుక్మమ్మ మృతిపై టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం

**కూకట్ పల్లి, జూలై 31(ప్రజా జ్యోతి)** : తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి గారి మాతృమూర్తి కీ.శే. పట్నం రుక్కమ్మ మరణవార్త తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రుక్కమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కుటుంబానికి తల్లిని కోల్పోవడం ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. ఇలాంటి విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. రుక్కమ్మ ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎస్ఏటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేన రెడ్డి కూడా పాల్గొని పట్నం మహేందర్ రెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రుక్కమ్మ మరణం పట్ల తమ సంతాపాన్ని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కూడా కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. రుక్కమ్మ సేవా భావం, కుటుంబ విలువలను గుర్తు చేసుకుంటూ, ఆమె మృతి కుటుంబానికే కాకుండా ఆమెను ఆదర్శంగా భావించిన అందరికీ తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రుక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, పట్నం మహేందర్ రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



తెలియజేశారు. భగవంతుడు వారికి ఈ విషాదాన్ని తట్టుకునే ఆత్మస్థైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమం విషాద వాతావరణంలో జరిగింది. పార్టీ నాయకులు, శ్రేయోభిలా షులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై రుక్కమ్మకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అందరూ రెండు నిమిషాల మౌనం పాటించి, దివంగత రుక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్‌కు ఘన సన్మానం

**శేర్లింగంపల్లి బీసీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ – – ప్రభాకర్ యాదవ్**

**కూకట్ పల్లి, జూలై 31(ప్రజా జ్యోతి)** : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ప్రభాకర్ యాదవ్ ను శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ బీజేపీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ నాయకులు అక్కినపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు, ములుగు జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ కొనడాల నరేష్ హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కినపల్లి సాయికుమార్ మాట్లాడుతూ, ప్రభాకర్ యాదవ్ రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం శేర్లింగంపల్లి ప్రాంతానికే గర్వకారణమని పేర్కొన్నారు. మంచి వ్యక్తిత్వం, ఓర్పు, సహనం కలిగిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ప్రజల సమస్యలపై స్పందించే నాయకత్వం కలిగిన ప్రభాకర్ యాదవ్ వంటి వ్యక్తి రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు చేపట్టడం బీసీ సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, తనకు రాష్ట్ర పార్టీ కల్పించిన ఈ బాధ్యత ఎంతో గౌరవప్రదమైనదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు, వారి హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని వర్గాల బీసీల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బీసీ యువతకు ఉపాధి, విద్య, సామాజిక సాధికారత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల సహకారంతో ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొనడాల నరేష్ మాట్లాడుతూ, ప్రభాకర్ యాదవ్ రాష్ట్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా పనిచేసి బీసీ వర్గాల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి నాయకుడు ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రభాకర్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ



ఆయన నాయకత్వంలో ఓబీసీ మోర్చా రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి కళ్యాణి దుర్గాప్రసాద్, పాపిరెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్ల బీజేపీ ముఖ్య నాయకులు, ఓబీసీ మోర్చా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సన్మాన కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపగా, శేర్లింగంపల్లి ప్రాంతంలో బీసీ వర్గాల అభివృద్ధికి మరింత సమన్వయంతో పనిచేయాలనే సంకల్పాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

# మార్గదర్శిని కాలనీలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటన

**. ప్రజా సమస్యలపై అధికారులకు తక్షణ ఆదేశాలు**

**బోయిన్ పల్లి, జూలై 31 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రసూల్‌పురా వార్డు–2 పరిధిలోని మార్గదర్శిని కాలనీలో స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు. ముందుగా కాలనీలోని జైన్ కమ్యూనిటీ హాల్లో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానికులతో సమావేశమైన ఎమ్మెల్యే వారి సమస్యలను తెలుసుకుని వినతిపత్రాన్ని స్వీకరించారు.



అనంతరం కాలనీలో పర్యటిస్తూ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు వివరించిన సమస్యలపై ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో రమణ గురుస్వామికి ఘన సన్మానం

**అరుణ్ గురు స్వామి ఆశీస్సులతో భక్తుల సమక్షంలో ఆధ్యాత్మిక వేడుకలు**

**స్వామి ఆశీర్వాదం పొందిన శిష్య బృందాలు**

**బాలానగర్, జులై 31:(ప్రజా జ్యోతి)** :గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక భక్తి, గురుభక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా అత్యంత వైభవంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి వారి ఆశీస్సులతో రమణ గురు స్వామి వారి స్వగృహంలో, అనంతరం నారాయణ గురు స్వామి వారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో గురు పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో శిష్యులు, భక్తులు పాల్గొని గురువుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ పార్క్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగాయి. బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన శిష్య బృందంతో పాటు బీరంగూడ శిష్య బృందం కూడా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.



గురువుల పట్ల తమకున్న అపారమైన భక్తిని చాటుతూ రమణ గురు స్వామిని ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అనంతరం రమణ గురు స్వామి శిష్యులను ఆశీర్వదిస్తూ, గురువు అనుగ్రహం జీవితానికి మార్గదర్శకమని, గురువు చూపిన సన్మార్గంలో నడిచిన వారికే నిజమైన ఆధ్యాత్మిక పరిపూర్ణత లభిస్తుందని పేర్కొన్నారు. గురు సేవ, భక్తి, వినయం, క్రమశిక్షణ ప్రతి శిష్యుడు జీవితంలో అలవరచుకోవాలని సూచించారు. శిష్యులు మాట్లాడుతూ, గురు పౌర్ణమి రోజున గురువులను స్మరించడం భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన సంప్రదాయమని, గురువు ఆశీస్సులతోనే జీవితంలో విజయాలు, శాంతి, ఆధ్యాత్మిక వికాసం సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా గురు పౌర్ణమి వేడుకలను నిర్వహిస్తూ గురుభక్తిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియా శిష్య బృందం, బీరంగూడ శిష్య బృందం, భక్తులు, శిష్యులు, ఆధ్యాత్మిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువులకు వందనాలు సమర్పించి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం మొత్తం భక్తి, ఆధ్యాత్మికత, గురు మహిమను చాటిచెప్పేలా ఎంతో వైభవంగా జరిగింది.

# అక్రమ సంబంధాలు పెట్టుకుంటే కఠిన చర్యలు

**పోలీసులకు సజ్జనార్ వార్నింగ్**

**హైదరాబాద్ జులై 31 ( ప్రజా జ్యోతి )** హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు ఆయన ఓల్డ్ సిటీ మహంకాళి అమ్మావారి శికర పూజకు వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతోమాట్లాడుతూ ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణరెడ్డి కేసులో దర్యాప్తు నిష్పక్షపాతంగా కొనసాగుతుందని చెప్పారు. ఏ స్థాయిలో ఉన్న పోలీసు అధికారులపై ఇల్లీగల్ రిలేషన్ ఫిర్యాదు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూబ్లీహిల్స్, మలక్ పేట్, దోమలగూడ, ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదులపై అధికారులను సస్పెండ్ చేశామని అన్నారు. బాధితులకు న్యాయం



చేయడం కోసమే హైదరాబాద్ పోలీసులు ఉన్నారని స్పష్టం చేశారు. ఎస్‌బీ ద్వారా విచారణ జరిపించి ఆరోపణలు వచ్చిన పోలీసులపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పోలీస్ శాఖకు ఎలాంటి మచ్చ తీసుకువచ్చే పనులు చేసినా ఎవరినీ సహించేది లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ పోలీసులు సక్రమంగా డ్యూటీ చేయాలని హెచ్చరించారు. అనవసర విషయాల్లో పోలీస్ డ్రెస్ అడ్డుపెట్టుకుని ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని అన్నారు. ఇదిలా ఉంటే ఇటీవల పోలీస్ శాఖలో వరుస లైంగిక వేధింపుల ఘటనలు కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. వారం రోజుల వ్యవధిలోనే పలు ప్రాంతాల్లో పోలీసులపై లైంగిక వేధింపుల కేసులు నమోదయ్యాయి. బాధితులు బయటకు వచ్చి ఫిర్యాదు చేయడంతో సదరు అధికారులపై చర్యలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ కొందరు ఖాకీల తీరు మారడంలేదు. దీంతో మొత్తం పోలీస్ శాఖపై విమర్శలు వస్తున్నాయి.

# జాతీయ స్థాయిలో రాణించిన పవర్‌లిఫ్టర్లకు ఘన సన్మానం

**.మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ అభినందనలు**

**బోయిన్ పల్లి,జూలై 31 (ప్రజా జ్యోతి)**:మహారాష్ట్ర రాష్ట్రంలోని ఔరంగాబాద్‌లో ఈ నెల 18 నుంచి 23 వరకు నిర్వహించిన మాస్టర్స్ నేషనల్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్--2026లో విశిష్ట ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ క్రీడాకారులు, ప్రతినిధులను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ శాలువాలు కప్పి



ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లా ప్రతిష్ఠను దేశవ్యాప్తంగా చాటిన క్రీడాకారులు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రం, దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ కంచి మహేందర్ యాదవ్, చీఫ్ అడ్వైజర్ ముద్దం మల్లిఖార్జున్ యాదవ్, అధ్యక్షుడు రవి సింగ్ బిడ్లాన్, జనరల్ సెక్రటరీ ఎన్. అనిల్ యాదవ్, ఖజానాదారు బి. శేషు యాదవ్తో పాటు అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# బలమైన సామర్థ్యాలను నిర్మించడంపైనే మా దృష్టి

హైదరాబాద్: ఎన్ఎక్స్ టి క్వాంటుమ్ షిఫ్ట్ టెక్నాలజీస్ సంస్థకు చెందిన స్వదేశీ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన ఏఐం స్మార్ట్‌ఫోన్, భారతదేశంలో సాంకేతిక సామర్థ్యాలను నిర్మించడంలో తన వృద్ధిని మరియు పెట్టుబడులను వేగవంతం చేస్తూ, ఆర్థిక సంవత్సరం 2026--27లో రూ 7,500 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. జూలై 2025లో ప్రారంభమైనప్పటి నుండి కంపెనీ ఇప్పటికే 2 మిలియన్లకు పైగా స్మార్ట్‌ఫోన్‌లను విక్రయించింది.




ఏఐం స్మార్ట్‌ఫోన్ సీఈఓ మరియు ఎన్ఎక్స్ టి క్వాంటుమ్ షిఫ్ట్ టెక్నాలజీస్ వ్యవస్థాపకులు అయిన మాధవ్ శెత్, ఈ సందర్భంగా మాట్లాడుతూ, “భారతదేశం ఇప్పటికే ప్రపంచంలోని అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్లు మరియు తయారీ కేంద్రాలలో ఒకటిగా తనను తాను నిలబెట్టుకుంది. తదుపరి అవకాశం భారతదేశం నుండి ప్రపంచస్థాయిలో పోటీపడగల సాంకేతిక బ్రాండ్‌లను నిర్మించడం. ఏఐం ద్వారా, ప్రపంచ పరిశ్రమ నేర్చుకున్న అంశాలను స్వీకరించి, దేశంలో సాఫ్ట్‌వేర్, పరిశోధన–అభివృద్ధి, ఇంజినీరింగ్ మరియు మేధో సంపత్తి రంగాలలో బలమైన సామర్థ్యాలను క్రమంగా నిర్మించడంపై మా దృష్టి కేంద్రీకృతమై ఉంది,” అని అన్నారు.

# ముగిసిన దక్షిణాదిలోనే అతిపెద్ద జీసీసీ-ఏఐ సమ్మిట్-26

**హైదరాబాద్, జూలై 31 (ప్రజా జ్యోతి)** : హైసియా, 3 ఏఐ సంయుక్తంగా నిర్వహించిన దక్షిణాదిలోనే అతిపెద్ద జిసిసిఎక్స్ హైదరాబాద్–26 సమ్మిట్ హెచ్ఐసీసీ–నోవోటెల్‌లో ముగిసిందని హైసియా అధ్యక్షుడు ఫ్లైట్ లెఫ్టినెంట్ బిపిన్ పెండ్యాల శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 3 ఏఐ సీఈఓ సమీర్ ధనరాజానీ తో కలసి ఆయన మాట్లాడుతూ 1,200 మందికి పైగా ప్రతినిధులు, 70 మందికి పైగా గ్లోబల్ ఇండస్ట్రీ లీడర్లు పాల్గొన్న ఈ సదస్సులో పీడబ్ల్యూసీ శ్వేతపత్రాన్ని విడుదల చేసి



జీసీసీ వన్ అవార్డ్స్–26 ప్రదానం చేసినట్లు చెప్పారు. పలు పరిశ్రమలకు చెందిన ప్రముఖులు పాల్గొని ఏఐ–నేటివ్ జీసీసీలు, ఏజెంటిక్ ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఏఐ గవర్నెన్స్, హ్యూమన్–ఏఐ భాగస్వామ్యం, ఇంజినీరింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

# దూలపల్లిలో (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు



**కొంపల్లి, జూలై 31 (ప్రజాజ్యోతి)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం అధికారులు దూలపల్లి డివిజన్‌లో శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ కార్యదర్శి నవీన్ కుమార్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ లావణ్య, నోడల్ అధికారి విరాట్ రాజు, కీర్తి రెడ్డి వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. అధికారులు బూత్ లెవల్ ఆఫీసర్లు (బి ఏ ల్ ఓ లు), బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఏ ల్ ఏ లు)తో మాట్లాడి ఇప్పటివరకు పూర్తి చేసిన దరఖాస్తుల వివరాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఓటరు వివరాల ధృవీకరణ, ఇంటింటి సర్వే తదితర అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగాలని సూచించారు. ఓటర్లందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ బ్యాంక్ డైరెక్టర్ దప్పు నరేందర్, చింతల నాగరాజు, సాయి, చందు యాదవ్, దుర్గా అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్




**షాబాద్ జులై 31 (ప్రజాజ్యోతి )** తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తల్లి పట్నం రుక్కమ్మ ఇటీవల పరమపదించిన నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మహేష్ కుమార్ గౌడ్, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం మనోబలాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సాట్ చైర్మన్ శివసేన రెడ్డి కూడా పాల్గొని దివంగత రుక్కమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తమ్మలి రవీందర్ కావలి చంద్రశేఖర్ సర్పంచ్ అశోక్ ఉపసర్పంచ్ దండు రాహుల్ కుమ్మరి చెన్నయ్య రాహుల్ పాల్గొన్నారు.

# మీ ఓటు హక్కును కాపాడుకునేందుకు మిగిలింది మూడు రోజులు మాత్రమే.




**ఉప్పల్,జులై31,(ప్రజాజ్యోతి):** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తీసుకున్న ఎన్యుమరేషన్ ఫారమ్స్ తిరిగి మూడు తారీకు లోపల సబ్మిట్ చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తెలియజేశారు సుమారు 20 రోజులుగా నాచారంలోని పలు ప్రాంతాలలో ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ హెల్ప్ డెస్కును ఏర్పాటు చేయడం జరిగింది. అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ ముందు ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లో ఎన్ని మరేసన్ పారాలనుఅందజేయడమైనది. ఈ కార్యక్రమంలో విట్టల్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ దేవులపల్లి యాదగిరి చంద్రశేఖర్ పెంటయ్య శ్రీనివాస్ హరి ప్రసాద్ భాగ్య అరుణ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి -- బీజేవైఎం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 31(ప్రజాజ్యోతి)** బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకులు పారంద సాయి, జయతేజ ఆధ్వర్యంలో హయత్‌నగర్, మన్సూరాబాద్ పరిధిలోని పలు కళాశాలల్లో విద్యార్థుల సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోలాం యశ్పాల్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్పందించకపోతే బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# స్మిత రెడ్డి డిజైనర్ స్టూడియో ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జూలై31,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ భగయత్ లో స్మితా రెడ్డి డిజైనర్ స్టూడియోను ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం జరిగిన డిజైనర్స్ స్టూడియో ప్రారంభోత్సవానికి రజితపరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో యజమాన్యులు,స్మితారెడ్డి కె.స్వాతి రెడ్డి, కె స్మితి రెడ్డి, పి . లతా రెడ్డి, పి.స్వాతి రెడ్డి, పి. స్వప్నిక రెడ్డి, పి. నర్సిరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, వరాల విజయ్ రెడ్డి, పి .శ్రీనాథ్ రెడ్డి, కె. సాథ్విక్ రెడ్డి, జి.పాండు రంగారెడ్డి, సి.నర్సరెడ్డి జితేందర్ రెడ్డి, కన్నమైన నరేష్ ముదిరాజ్, సలీం, బాబి, ఇతరులు పాల్గొన్నారు,


# కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి 24వ వర్ధంతి కార్యక్రమంలో ఘనంగా నివాళులు



**ఉప్పల్,జూలై31(ప్రజాజ్యోతి):** హబ్సిగూడలోని కెప్టెన్ వీర రాజా రెడ్డి మార్గ్ వద్ద శుక్రవారం నిర్వహించిన అమర జవాన్ కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి 24వ వర్ధంతి కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానిక నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి , గాయం శ్రీధర్ రెడ్డి ,బద్దం మధుసూదన్ రెడ్డి పాల్గొని కెప్టెన్ వీర రాజా రెడ్డి దేశం కోసం చేసిన అత్యున్నత త్యాగాన్ని స్మరించుకున్నారు. యువత దేశభక్తిని అలవర్చుకొని, భారత సైనికుల సేవా త్యాగాలను ఎల్లప్పుడూ గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని రెడ్డి అసోసియేషన్, హబ్సిగూడ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమర జవాన్‌కు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల సేవలను చిరస్మరణీయంగా నిలుపుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు.

# ఆధార్ ఈ-కేవైసీ పేరిట అధిక వసూళ్లు..?

న్యూ బోయిన్‌పల్లి యూనియన్ బ్యాంక్ ఆధార్ కేంద్రంపై వినియోగదారుల ఆరోపణలు






**బోయిన్‌పల్లి, జూలై 31 (ప్రజా జ్యోతి):** రేషన్ కార్డు ఈ-కేవైసీ గడువు సమీపిస్తుండటంతో ఆధార్ నమోదు, అప్డేట్ కేంద్రాల వద్ద ప్రజల రద్దీ పెరిగింది. ఈ నేపథ్యంలో న్యూ బోయిన్‌పల్లిలోని యూనియన్ బ్యాంక్ ఆధార్ నమోదు కేంద్రంలో బయోమెట్రిక్, ఈ-కేవైసీ అప్డేట్‌ల పేరుతో రూ.150 చొప్పున వసూలు చేస్తున్నారని పలువురు వినియోగదారులు ఆరోపించారు. శుక్రవారం ఉదయం నుంచే ఆధార్ అప్డేట్ కోసం వచ్చిన ప్రజలు, చిన్నారులతో కలిసి గంటల తరబడి క్యూల్లో వేచి ఉండాల్సి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని సిబ్బందిని అదనపు ఫీజు గురించి ప్రశ్నించగా, "ఇష్టముంటే చేయించుకోండి... లేకపోతే వెళ్లండి" అనే సమాధానం ఇచ్చారని పలువురు ఆరోపించారు. కేంద్ర ఇన్‌చార్జిని సంప్రదించగా సర్వర్, పేపర్ ఛార్జీల పేరుతో రూ.150 చెల్లించాల్సిందేనని చెప్పారని వినియోగదారులు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 5--7 ఏళ్లు, 15--17 ఏళ్ల మధ్య జరిగే తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్‌లు నిర్దిష్ట షరతుల మేరకు ఉచితం కాగా, ఇతర ఆధార్ సేవలకు కూడా నిర్దేశిత గరిష్ట ఫీజు మాత్రమే వసూలు చేయాలని మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. ప్రతి కేంద్రంలో ఫీజుల వివరాలను బోర్డుపై ప్రదర్శించడంతో పాటు చెల్లించిన మొత్తానికి రశీదు ఇవ్వడం తప్పనిసరి. అధికారికంగా అనుమతించిన దానికంటే ఎక్కువ ఫీజు వసూలు చేసినట్లయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవచ్చని వినియోగదారులు పేర్కొంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మంత్రులు వ్యాపారం చేస్తున్నారు: జె. రామకృష్ణ

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఉపాధ్యక్షుడి తీవ్ర విమర్శలు



**బోయిన్ పల్లి, జూలై 31 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జె. రామకృష్ణ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మహేంద్రహిల్స్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో పేద ప్రజలపై ప్రభుత్వం ఆర్థిక భారం మోపుతోందని ఆరోపించారు. మల్కాజిగిరి పరిధిలోని సర్వే నంబర్ 844/1, అలాగే కోర్టు వివాదంలో ఉన్న సర్వే నంబర్ 74లో ఇళ్ల నిర్మాణం ఎలా చేపడతారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ముందుగా రూ.10 వేల దరఖాస్తు రుసుము, అనంతరం ఇల్లు మంజూరైన తర్వాత రూ.6 లక్షలు చెల్లించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అంత మొత్తం చెల్లించినా కేవలం 400 చదరపు అడుగుల ఫ్లాట్ మాత్రమే ఇస్తున్నారని, బహుళ అంతస్తుల నిర్మాణం వల్ల పేదలు నష్టపోతున్నారని విమర్శించారు. ప్రభుత్వం సంక్షేమ పథకం అమలు చేస్తోందా? లేక పేదలతో వ్యాపారం చేస్తోందా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే టిమ్స్ ఆసుపత్రి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ అనుమతులే కీలకమని పేర్కొంటూ, సీవరేజ్ వ్యవస్థ పూర్తయ్యే వరకు ఆసుపత్రిని ప్రారంభించవద్దని ప్రభుత్వాన్ని కోరారు. బోనాల సందర్భంగా కంటోన్మెంట్ పరిధిలోని ఆలయాలకు ఇతర ప్రాంతాలతో పోలిస్తే తక్కువ నిధులు కేటాయిస్తున్నారని ఆరోపిస్తూ, ఈ అంశంపై ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రక్షణ సేన ఉప్పల్ ఇన్‌చార్జిగా పంజిరాయ్ శ్రామన్ దేవ్ నియామకం



**ఉప్పల్, జులై31,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రక్షణ సేన ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పంజిరాయ్ శ్రామన్ దేవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు ఈగ సంతోష్ కుమార్ ముదిరాజ్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకుడు ఉరుసు బాలకృష్ణ, టీఆర్‌ఎస్ ఉప్పల్ సీనియర్ నాయకులు కృష్ణ నాయక్, రంగు శేఖర్ గౌడ్, సంఘీ శ్రీనివాస్, కాయ శంకర్, కటారి సతీష్‌తో పాటు పలువురు నాయకులు ఆయనను అభినందించి, నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈగ సంతోష్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం శ్రామన్ దేవ్‌కు కీలక బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. ఆయన నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పంజిరాయ్ శ్రామన్ దేవ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను ప్రజాసేవకు లభించిన అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. సీనియర్ నాయకుల మార్గదర్శకత్వం, కార్యకర్తల సహకారంతో పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేసి, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంజిరాయ్ శ్రామన్ దేవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

వార్డు ఇన్‌చార్జులు, బీఎల్‌ఏలతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమీక్ష



**బోయిన్ పల్లి, జూలై 31 (ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. శుక్రవారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో వార్డు ఇన్‌చార్జులు, బీఎల్‌ఏలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేందుకు ఇంకా కేవలం మూడు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని, బీఎల్‌ఏలు ప్రతి బూత్‌లో పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. బీఎల్‌ఓలతో సమన్వయం చేసుకుని అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును పరిశీలించి ప్రక్రియను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్యారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ఇన్‌చార్జులు, బీఎల్‌ఏలు పాల్గొన్నారు.

# చిరువ సుమన్ శర్మ (పంతులు)అకాల మృతి

వారి కుటుంబాని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జులై31,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ సాయి బాబా కాలనీకి చెందిన చిరువ రమాదేవి కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి సుమన్ శర్మ మరణ వార్త తెలుసుకున్న ఉప్పల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి చిరువ రమాదేవి కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# ఇన్ముల నర్వ గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

గ్రామస్తుల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

గ్రామ పంచాయతీ అభివృద్ధి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు



**కొత్తూర్ జులై 31 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని ఇన్ముల నర్వ గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామాభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమావేశంలో సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ సి. హెచ్. అరుంధతి, తహసీల్దార్ శ్రీమతి ముంతాజ్, కొత్తూరు సీఐ నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు చర్చించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 5.33 కోట్ల విలువైన అభివృద్ధి పనులు మంజూరు కాగా, అందులో రూ. 3 కోట్ల విలువైన పనులు ఇప్పటికే పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. అలాగే ఇన్ముల నర్వ గ్రామానికి రూ. 5 కోట్ల వ్యయంతో ప్రయాణ ప్రాంగణం (బస్ స్టాండ్) మంజూరైనట్లు వెల్లడించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేకు పలు అభివృద్ధి వినతిపత్రాలను అందజేశారు. వాటిలో జేపీ దర్గా సమీపంలో గ్రామపంచాయతీ కార్యాలయ సముదాయం నిర్మాణం, జేపీ దర్గా ప్రాంతంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు, ఇన్ముల నర్వ గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, స్మశానవాటిక వద్ద అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం, ఆధునిక వైద్యశాల ఏర్పాటు వంటి ప్రధాన డిమాండ్లు ఉన్నాయి. వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపట్టేందుకు కృషి చేస్తామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

## పారిశుద్ధ్య, చెత్త డంపింగ్ కార్మికులకు ప్రత్యేక ఇందిరమ్మ టవర్స్ నిర్మించాలని

## ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ డిమాండ్



**కత్బుల్లాపూర్ జులై 31 ప్రజాజ్యోతి** పారిశుద్ధ కార్మికులకు మరియు చెత్త డంపింగ్ కార్మికులకు ప్రత్యేక ఇందిరమ్మ టవర్స్ నిర్మించాలి ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య గౌడ్ డిమాండ్ జగదీర్ గుట్ట చెత్త సేకరణ డంపింగ్ వద్ద కార్మికులను కలిసి రోడ మేస్త్రి నగర్ డివిజన్ మద్దుమ్ నగర్ మాజీ కౌన్సిలర్ వరమ్మ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పరిశుద్ధ కార్మికులకు డబల్ బెడ్ రూమ్స్ అవకాశం కల్పిస్తారని చెప్పి మోసం చేశారని అవకాశం కల్పించలేదని అన్నారు పరిశుద్ధ కార్మికులు చెత్త రిక్షా డంపింగ్ కార్మికులు కరోనా సమయంలో ఇబ్బంది పడ్డారని అద్దె ఇళ్లల్లోకి రానీయకపోతే రోడ్డుపైన జీవనం గడిపారు అన్నారు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన పారిశుద్ధ కార్మికులకు మరియు చెత్త సేకరణ కార్మికులకు ఇందిరమ్మ ప్రత్యేక టవర్స్ నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో కార్మిక శాఖ మంత్రి గృహ నిర్మాణ మంత్రి కి దృష్టిలో తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య గౌడ్ అన్నారు గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో వందలాది మందికి రాజీవ్ గృహాలు ఇల్లు ఇచ్చారని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలలో పారిశుద్ధ కార్మికులకు చెత్త డంపింగ్ కార్మికులకు ప్రత్యేకంగా ఇంద్రమ్మ టవర్స్ హెచ్ఎంటి ఖాళీ స్థలంలో కేటాయించి ఇండ్లు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కార్మిక సంఘాలను కలుపుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు

# ప్రాణాలు తోడేస్తున్న నిర్లక్ష్యం.. పాలకులకు పట్టింపు లేదా? బొబ్బ నవతారెడ్డి

చెరువులు,నాలాలు మ్యాన్‌హోళ్ల వద్ద కనీస జాగ్రత్తలు ఏవీ

గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనుగొనడంలో ప్రజాప్రతినిదులు ప్రభుత్వ యంత్రాంగం ఘోర వైఫల్యం

ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోకుండా.. తూతూ మంత్రంగా అధికారులు,ప్రజాప్రతినిధుల చర్యలు

అధికారులు,ప్రజాప్రతినిధుల తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ధ్వజం

**శేరిలింగంపల్లి,జూలై 31(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాలకుల నిర్లక్ష్యానికి, అధికారుల అలసత్వానికి అమాయక ప్రాణాలు బలవుతున్నాయని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి,అల్లఉద్దీన్ పటేల్, మిద్దెల మల్లారెడ్డి,పొట్ట నరేందర్ యదవ్,విజయ్ కుమార్ రెడ్డి,సంగారెడ్డి,జనార్దన్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమనగర్ రైల్వే అండర్‌పాస్ వద్ద ఉన్న ప్రమాదకరమైన నాలాలో పడి గల్లంతైన వృద్ధుడు బాలయ్య (70) ఆచూకీ ఇంతవరకు లభించకపోవడం ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని వారు విమర్శించారు. పాలకుల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు.

నిద్రమత్తులో అధికారులు,ప్రజాప్రతినిధులు .. గాలిలో ప్రాణాలు నియోజకవర్గంలో ప్రతి వర్షాకాలం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోందని, మ్యాన్‌హోళ్లు, తెరిచి ఉన్న నాలాల వద్ద కనీస రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘోరాలు జరుగుతున్నాయన్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగి,రక్షణ లేక ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోయిన విషాదాలు కళ్లముందే ఉన్నప్పటికీ.. స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు కనీసం చీమ కుట్టినట్లయినా లేదు. గతం నుంచి గుణపాఠం నేర్చుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఆ దిశగా కనీస ప్రయత్నం చేయడం లేదని వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రకటనలే తప్ప పనులు లేవు..అంతా తూతూ మంత్రమే బాలయ్య గల్లంతైన తర్వాత అధికారులు,ప్రజాప్రతినిధులు, ఘటనా స్థలానికి వచ్చి.. జీహెచ్ఎంసీ,పోలీసు,ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా తదితర శాఖల అధికారులతో కలిసి గాలింపు చర్యలు ముమ్మరం చేశామని చెబుతున్న మాటలు కేవలం తూతూ మంత్రంగా మిగిలిపోతున్నాయని వారు ఎద్దేవా చేశారు. ఇంత ప్రభుత్వ యంత్రాంగం ఉండి,ఆధునిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా.. గల్లంతైన ఒక మనిషి ఆచూకీని 4 రోజులుగా కనుగొనలేని దయనీయ స్థితిలో ప్రభుత్వం, అధికారులు, ఎమ్మెల్యే ఉండటం సిగ్గుచేటన్నారు. ఎప్పుడూ ప్రమాదాలు జరిగిన వెంటనే నాలాల వెంట రెయిలింగ్ ఏర్పాటు చేస్తామని,భద్రతా చర్యలు తీసుకుంటామని ప్రగల్భాలు పలికే ప్రజాప్రతినిధులు.. ఆచరణలో మాత్రం చేతులెత్తేస్తున్నారని దుయ్యబట్టారు.



కేవలం ప్రాణాలు పోయినప్పుడు మొక్కుబడిగా పరామర్శించి,ఫొటోలకు ఫోజులిచ్చి వెళ్లే సంస్కృతికి ప్రజాప్రతినిధులు,స్వస్తి పలకాలని హితవు పలికారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు నిద్రమత్తు వీడి తక్షణమే బాలయ్య ఆచూకీ కనుగొనాలని,ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నాలాలు,మ్యాన్‌హోళ్ల వల్ల ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా తక్షణమే కట్టుదిట్టమైన శాశ్వత చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డీ.సలీం,శ్రీనివాస్ రెడ్డి,రాములు,చారి,చందర్ రావు,శభన,అంజి యాదవ్,అనంత రెడ్డి,రాజశేఖర్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ ఉప్పల్ పోలీసుల ఆపరేషన్ ముస్కాన్

**ఉప్పల్,జులై31,(ప్రజాజ్యోతి):** 12వ ముస్కాన్ టీమ్ ఉప్పల్ సబ్ డివిజన్ బాలల రక్షక విభాగం సిబ్బంది తో మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉప్పల్ సబ్ డివిజన్ ఏసిపి వై వెంకట్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ ఎల్బీనగర్ ఆధ్వర్యంలో టీమ్ ఇన్చార్జ్ కె ఇద్దయ్య రెస్క్యూ టీం విభాగం చైల్డ్ లేబర్ చైల్డ్ మ్యారేజ్ పిల్లలను గుర్తించిన తర్వాత తనిఖీలు నిర్వహించి యజమానులపై కేసులు నమోదు చేయించి బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆపరేషన్ ముస్కాన్ విధులు నిర్వహించినారు.




ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్ నుండి 15 ఎఫైర్లు 21 జీడీలు నాచారాశీ పిఎస్ 9 ఎఫైర్లు 14 జీడీలు, కుషాయిగూడ పిఎస్ 5 ఎఫ్ ఐ ఆర్ లు 6 జీడీలు కేసులు నమోదు అయినాయి మొత్తం బాలురు బాలికల సంఖ్య 80 నమోదయినాయి వీటిలో భాగంగా సి డబ్ల్యూ సి బాలుర రక్షక భవనం ముందు చైర్పర్సన్ ముందు హాజరు పరచగా ఓనర్లకు నేల జీతం చొప్పున ఒక్కొక్కరికి 18,000/-, 40,000/- కేసును బట్టి కలెక్టర్ ఆఫీస్ లో డిడి లు బాలురు బాలికల పేరు మీద డిపాజి చేయుట కు ఆదేశించినైనది

## ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆహ్వానం

. ఆగస్టు 2 వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించిన ఆలయ అధికారులు



**బోయిన్ పల్లి, జూలై 31.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ఆగస్టు 2న నిర్వహించనున్న లష్కర్ బోనాల మహోత్సవాలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ను ఆలయ అధికారులు, ట్రస్ట్ సభ్యులు, పూజారులు శుక్రవారం ఆహ్వానించారు. పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆలయ ప్రతినిధులు బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి, అమ్మవారి మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వాదాలు పొందాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కృపతో బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. ఉత్సవాల నిర్వహణకు ఆలయ కమిటీ చేస్తున్న ఏర్పాట్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు, అధికారులు, పూజారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పురోహిత అర్చక రత్న బిరుదుతో ఏల రాము రామానుజాచార్యకు ఘన సత్కారం

## చింతల్ పురోహితునికి అరుదైన పురస్కారం



**కుత్బుల్లాపూర్ జులై 31(ప్రజాజ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ పురోహితునికి అరుదైన పురోహిత అర్చక రత్న బిరుదుతో ఏల రాము రామానుజాచార్యకు ఘన సత్కారం లభించింది. అఖిల భారత పద్మ బ్రాహ్మణ సంఘం 28వ వార్షికోత్సవ వేడుకలు ఇటీవల తమిళనాడు లోని శ్రీరంగంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గిరి గుట్ట చింతల్ ద్వారకానగర్కు చెందిన ప్రముఖ పురోహితుడు ఏల. రాము రామానుజాచార్యకు ఆయన అందిస్తున్న విశిష్టమైన పౌరోహిత్య, ఆధ్యాత్మిక సేవలను గుర్తించి పురోహిత అర్చక రత్న బిరుదుతో సత్కరిం చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం జాతీయ అధ్యక్షులు గుర్రం బొజ్జయ్య శాస్త్రి, తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు రుద్ర పాండు శాస్త్రి, ప్రముఖ పండితులు సీత వంశీ భట్టాచా ర్యులు మాట్లాడుతూ రాము రామానుజాచార్యులు ఎన్నో సంవత్సరా లుగా పౌరోహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తూ ధార్మిక విలువ లను సమాజంలో పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీ యమని కొనియాడారు. ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల కుటుంబ సభ్యులు, శిష్యులు, భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ రాము రామానుజాచార్యులకు అభినందనలు తెలిపారు.

## మలక్‌పేట్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా కె.వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ జులై 31 ( ప్రజా జ్యోతి ) :** హైదరాబాద్ నగరంలోని మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ కు కొత్త స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)గా కె.వెంకట్ రెడ్డి శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పోలీసు అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ఎస్‌హెచ్‌వో కె.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మరింత చేరువయ్యే పోలీసింగ్‌ను అమలు చేస్తామని తెలిపారు. నేరాల నియంత్రణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని పేర్కొంటూ, ఏ సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొని నూతన ఎస్‌హెచ్‌వో కె.వెంకట్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ, ఆయన విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## పట్నం మహేందర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ చీఫ్



**చేవెళ్ల జూలై 31(ప్రజా జ్యోతి):** తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి తల్లి పట్నం రుక్కమ్మ ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మహేష్ కుమార్ గౌడ్, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం పట్నం మహేందర్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సాట్ చైర్మన్ శివసేన రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్ పాల్గొని రుక్కమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# గ్రామాల సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

**సర్పంచులు ప్రస్తావించిన సమస్యలపై వెంటనే స్పందించాలి**

**సమీక్ష సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు**



**చేవెళ్ల, జూలై 31 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఆడిటర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం చేవెళ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బన్సీలాల్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దెబ్బతిన్న రహదారులు, తాగునీటి సరఫరా, అండర్ డ్రైనేజీ, ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విడుదల, విద్యుత్ అంతరాయాలు, వ్యవసాయ సమస్యలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై అధికారులకు వినతులు సమర్పించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ మండలంలో వేగంగా కొనసాగుతోందని తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. అంతారం, తంగడపల్లి, కౌకుంట్ల గ్రామాల్లో ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని ఆయా గ్రామాల సర్పంచులు పేర్కొంటూ ప్రజలను ఎస్ఐఆర్‌లో భాగస్వాములను చేయాలని కోరారు. ఆలూరు గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ--శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వెళ్లిన ప్రతిసారీ వైద్యులు కనిపించడం లేదని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా సర్పంచులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చివరి విడత బిల్లులు విడుదల కాలేదని ప్రస్తావించగా, త్వరలోనే బిల్లులు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సర్పంచులు ప్రస్తావించిన ప్రతి సమస్యను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో తీసుకుని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్, ఎస్సై శిరీష, వివిధ శాఖల అధికారులు, మండలంలోని సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాంపల్లి కోర్టు వద్ద కేటీఆర్ కు బార్ అసోసియేషన్ సంఘీభావం

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు (అడ్వకేట్) బన్నాల






**ఉప్పల్,జులై31,(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు లో భాగంగా మాజీ మంత్రి కేటీఆర్ పై నమోదు చేసిన ఫార్ములా-ఈ కేసు విచారణకు ఆయన నాంపల్లి కోర్టుకు హాజరైన సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులతో అడ్వకేట్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి అడ్వకేట్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.... కేటీఆర్ కు తమ మద్దతు తెలియజేస్తున్నామని తెలుపుతూ, న్యాయపరమైన పోరాటంలో కేటీఆర్ కు అండగా ఉంటామని పేర్కొన్నారు. చట్టంపై పూర్తి విశ్వాసం మాకు ఉన్నదని రాజకీయ కక్షసాధింపు చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, నిజం చివరికి తప్పకుండా గెలుస్తుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. నిజ నిజాలు త్వరలో వెలుగులోకి వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కేటీఆర్ కు అడ్వకేట్స్ అసోసియేషన్ మద్దతు,సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు హాజరై కేటీఆర్ కు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# జియాపల్లి- ఉప్పల్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌కు వినతిపత్రం

**మహిళలు, విద్యార్థులు, కార్మికులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం అత్యవసరమని విజ్ఞప్తి**

**ప్రైవేట్ రవాణాతో రోజువారీ వేతనంలో అధిక భాగం ఖర్చవుతోందని వినతి**





**ఉప్పల్,జూలై31,(ప్రజాజ్యోతి):** జియాపల్లి నుండి ఔషపూర్ మీదుగా ఉప్పల్ వైపు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి శుక్రవారం చెంగిచెర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్. స్వాతి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జియాపల్లి జమ్మిలాపేట్, ఔషపూర్ ప్రాంతాల ప్రజలు, ముఖ్యంగా ఉద్యోగాలు కూలి పనులకు వెళ్లే మహిళలు రాత్రి వేళల్లో తీవ్ర రవాణా ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో వారి రోజువారీ వేతనంలో గణనీయమైన భాగం రవాణా ఖర్చులకే వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొందని వివరించారు. జియాపల్లి నుండి ఔషపూర్ మీదుగా ఉప్పల్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించి ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, విద్యార్థులకు కార్మికులకు ఉపశమనం కల్పించాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డిపో మేనేజర్ ఎస్.స్వాతి సమస్యను సానుకూలంగా పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి బీసీ సంఘం ఉపాధ్యక్షులు, అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మరాజు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీకగా దర్గా ఊర్సు ఉత్సవాలు

. హజ్రాత్ మిస్కెన్ షా ఖాద్రి ఆర్‌హెచ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

. చాదర్ సమర్పించిన జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, జూలై 31.(ప్రజాజ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి కడక్‌పురాలోని హజ్రాత్ మిస్కెన్ షా ఖాద్రి ఆర్‌హెచ్ దర్గాలో దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఊర్సు ఉత్సవాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన చాదర్‌ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ, దర్గా ఊర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా హిందూ, ముస్లింలు కలిసి ఈ ఉత్సవాల్లో పాల్గొనడం భారతీయ సంస్కృతిలోని ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సామరస్యాలతో జీవించాలని దర్గాలో ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ ప్రతినిధులు జంపన ప్రతాప్‌తో పాటు కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జక్కుల మహేశ్వర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చోటు, ఇర్ఫాన్, సబ్రీ, మొహమ్మద్ సులేమాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందాలి

**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**

**సర్పంచులు, మండల స్థాయి అధికారులతో సమీక్ష**

**సమస్యలకు అధికారులు తక్షణమే స్పందించాలి**

**పథకాల లబ్ధి పొందేలా అధికారులు శ్రద్ధ వహించాలి**

**నాళాలు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి**

**భూసేకరణలో రైతులకు అన్యాయం జరగనివ్వం**

**సమస్యల పరిష్కారానికి నిరంతర పర్యవేక్షణ**



**యాచారం, జులై 31 (ప్రజాజ్యోతి):** అధికారులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం వల్లే ప్రజా సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించగలుగుతారని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చెప్పారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు, మండల స్థాయి అధికారులతో 45 రోజుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సమావేశంలో గ్రామాల వారీగా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతి సర్పంచులను, అధికారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా అభివృద్ధికి మరింత ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో నియోజకవర్గ అభివృద్ధికి రూ. 300 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. సమావేశంలో సర్పంచులు లేవనెత్తిన సమస్యలన్నీ పరిష్కరించేలా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు అంకితభావంతో పనిచేయడం వల్లే అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. భూసేకరణలో నష్టపోయిన రైతులని ఆదుకుంటామని రైతులకు అన్యాయం జరగనివ్వమని రికార్డుల ప్రకారం గుంట భూమి ఉన్న రైతులందరికీ న్యాయం చేస్తామన్నారు. అనుమతులు లేని ఫార్మ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ చేయవద్దని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మరోవైపు వెంచర్లలో రియల్ ఎస్టేట్ నిర్వాహకులచే నాళాలు కబ్జాకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అధికారులు ఎవరైనా చర్యలకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని సమస్యల పురోగతిపై ఆగస్టు 10 లోపు మళ్లీ నిర్వహించే సమావేశంలో అంశాలన్నిటిని సమీక్షిస్తామని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో రాధా రాణి, తహసిల్దార్ అయ్యప్ప, పిఆర్ డిఈ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీలత, ఏఈ సూర్యవంశీ, ఏవో రవినాథ్, వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, వెటర్నరీ అధికారి రేఖ, విద్యుత్ శాఖ ఏడి సీతారాం, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# కశింబాబా దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న సాయిపేట శ్రీనివాస్



**మేడ్చల్, జూలై 31 (ప్రజాజ్యోతి):** గుండ్లపోచంపల్లి మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ కశింబాబా దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో చాదర్ సమర్పించి శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కశింబాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గుండ్లపోచంపల్లి 299 డివిజన్ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ 299 అధ్యక్షుడు కుంద భానుచందర్, లేబర్ సెల్ నాయకుడు సాయిపేట మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు వడ్డే ప్రవీణ్‌తో పాటు గుల్బర్గా, నాచారం, బొల్లారం, గుండ్లపోచంపల్లి ప్రాంతాలకు చెందిన ముస్లిం మత పెద్దలు, నాయకులు అజాం బాబా, శైఫుల్ బాబా, హుసేన్ బాబా, సయెద్ హతిక్, అక్బర్ పాషా, షబ్బీర్, జాఫర్, అన్వర్, జావీద్, గౌస్, మొహమ్మద్ సాజిత్, షారుక్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు, అభిమానులు ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

# శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మహమ్మద్ నూరుద్దీన్‌కు ఘన వీడ్కోలు

పదవీ విరమణ పొందిన ఎస్ఐని సన్మానించిన సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూలై 31 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో గత సంవత్సరకాలంగా ఎస్ఐగా విధులు నిర్వహించిన మహమ్మద్ నూరుద్దీన్ శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి మహమ్మద్ నూరుద్దీన్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. సేవాకాలంలో క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు, శాఖకు విశేష సేవలందించిన మహమ్మద్ నూరుద్దీన్ సేవలను అధికారులు కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ సహచర అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఎర్రన్ పల్లి శ్రీనివాస్

**ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, 250 గజముల ఇంటి స్థలము, విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలి**



**కొడంగల్ జులై 31 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (టఫ్) ఆత్మీయ సమ్మేళనానికి హాజరై తెలంగాణ ఉద్యమకారుల కృషిని ఎత్తిపడుతూ హైదరాబాద్ ( బాగ్ లింగంపల్లి) సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో (రాంఖ) హాల్ నందు ప్రజా గాయని, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కో చైర్స్ పర్సన్ గౌరవ కామ్రేడ్ విమలక్క, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ అప్పటి ఉమ్మడి 10 జిల్లాల నుండి ౧బట జిల్లా కార్యవర్గం, అరుణోదయ (ఉద్యమకారులు) పెద్ద ఎత్తున హాజరై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల పైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, ఉద్యమకారులకు గుర్తింపు కార్డు,250 గజాల ఇంటి స్థలము,విద్యా, ఉద్యోగా,ఉపాధి అవకాశాలు కల్పించి,అమరవీరుల కుటుంబాలకు మరియు తెలంగాణ ఉద్యమకారులకు హెల్త్ కార్డులు,వారి పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా ప్రభుత్వమే చదివించి ఉద్యమకారులందరికి గౌరవ వేతనం లేదా (పెన్షన్) రూపంలో అందించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ మాజీ (టఫ్) జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్,అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర నాయకురాలు చెవిటి అనిత కుమారి,కళ కళాకారుడు అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్,కళాకారుడు శంకర్,విజయ్,కన్సోజ్ గోవర్ధన్,పాండు నాయక్,దేవనోని గూడెం వెంకటన్న,సర్దార్, తెలంగాణ ఉద్యమంలో మిలిటెంట్ పోరాటంలో సీమాంధుల పెట్టుబడిదారుల ఆస్తులు కొల్లగొట్టడం ఎమ్మార్ ప్రాపర్టీ పై దాడి కేసుల్లో తుఫాను వాహనాలు సీజై 60 రోజులు ఇబ్బందులు పడ్డ శ్రీనివాస్,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు మరణించగా.. అత్త ఉండగానే కోడలి పేరున ఆస్తి రిజిస్ట్రేషన్

**కోడలు పేరున రెండు ఎకరాల ఆరు గుంటలు రిజిస్ట్రేషన్**

**అత్త హక్కులను పక్కనపెట్టి కోడలి పేరున నమోదు చేశారన్న తల్లి, కుమార్తె ఆరోపణ**

**తమకు తెలియకుండానే గ్రామ పెద్దలు, తహసీల్దార్ సహకారంతో రిజిస్ట్రేషన్ జరిగిందంటూ ఆవేదన**



**బషీరాబాద్, జులై 31 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం గంగ్వార్ గ్రామంలో కుటుంబ ఆస్తి రిజిస్ట్రేషన్ వివాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోయిని శివమ్మ భర్త నాగప్ప కుటుంబానికి సంబంధించిన సర్వే నంబర్ 17 /డి పరిధిలో రెండు ఎకరాల 06 గుంటల భూమి కలదు బోయిని శివమ్మ మరణించిన అనంతరం మనుమడు రవి కుమార్ కు చిన్నతనంలోనే అతని పేరుపై రిజిస్ట్రేషన్ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బోయిని రవికుమార్ సుమారు రెండు నెలల క్రితం మృతి చెందాడు. అనంతరం జులై 17న అతని పేరులో ఉన్న ఆస్తిని రవికుమార్ తల్లి వెంకటమ్మ అనుమతి లేకుండా కోడలు బోయిని సుజాత పేరున రిజిస్ట్రేషన్ చేశారని రవి తల్లి వెంకటమ్మ, చెల్లెలు గోవిందమ్మ ఆరోపించారు. గ్రామ పెద్దలు, తహశీల్దార్ సహకారంతో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బోయిని రవికుమార్ భార్య సుజాత పేరు మీద రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారని వారు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత రిజిస్ట్రేషన్‌ను బ్లాక్‌లిస్ట్‌లో ఉంచి, కుటుంబ పెద్దల నుంచి వచ్చిన ఈ ఆస్తిలో తమతల్లి కూడా సగభాగం రిజిస్ట్రేషన్ నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. తమతల్లి జీవించి ఉండగానే ఆమె హక్కులను పరిగణనలోకి తీసుకోకుండా ఆస్తిని కోడలి పేరున నమోదు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై అధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. పెద్దల ఆస్తి కాబట్టి ఇట్టి ఆస్తిలో చెల్లెలు అయిన గోవిందమ్మ కూడా ఆస్తివాట రావాలని ఆమె కూడా ఆవేదన వ్యక్తం చేశారు.

ఇట్టి రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు మాకు సమాచారం ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు మీకు ఫోన్ చేస్తామని చెప్పారు. సమాచారం ఇవ్వకుండానే ఈనెల 17న రిజిస్ట్రేషన్ చేయడంతో నేను ఏ విధంగా జీవించాలి? నేను ఏ విధంగా బతకాలి నాకు గంజి ఎవరు పోస్తారని ఆ తల్లి ఆవేదన వ్యక్తం చేశారు.

# అసెంబ్లీ హామీల్లో సగమే అమలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పుష్కరం పూర్తయింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తర్వాత 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. కేసీఆర్ సారథ్యంలో పాలన సాగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రస్తుతం పాలన సాగుతోంది. అయితే రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రులు, మంత్రులు ఇచ్చిన హామీల అమలు పెద్ద సవాల్‌గా మారింది. ఇప్పటి వరకు సగం హామీలే నెరవేరాయని శాసనసభ హామీల అమలు కమిటీ స్వయంగా వెల్లడించింది. గడిచిన 12 ఏళ్లలో పాలకులు అసెంబ్లీ వేదికగా 2,266 హామీలు ఇచ్చారు. వీటిలో ఇప్పటి వరకు 1,092 అమలయ్యాయి. 1,174 హామీలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇందులో 750 హామీలు గత ప్రభుత్వ కాలంలో ఇచ్చినవి. అసెంబ్లీలో ఇచ్చే హామీలు ప్రజలకు ఇచ్చే నమ్మకం. అవి నెరవేరకపోతే ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం తగ్గుతుంది. రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఇన్ని సంవత్సరాలు గడిచినా సగం హామీలు పెండింగ్‌లో ఉండటం చట్టసభపై అలసత్వం నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. గత ప్రభుత్వ హామీలు ఎక్కువగా మిగిలిపోవడం ఒక వైపు. ప్రస్తుత ప్రభుత్వం వాటిని సమీక్షించి పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది. మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ సమక్షంలో జరిగిన సమావేశంలో పెండింగ్ హామీలపై చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఇది సానుకూల అడుగు. అయితే కేవలం సమీక్షతో సరిపోదు. సమయ పట్టిక, బాధ్యతలు నిర్ణయించి, పురోగతిని క్రమం తప్పకుండా ప్రజలకు తెలియజేయాలి. హామీలు అమలు కాకపోవడంతో ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరదు. అభివృద్ధి పథకాలు, సేవలు, స్థానిక సమస్యల పరిష్కారం ఆలస్యమవుతాయి. అసెంబ్లీలో ఇచ్చే హామీలు చట్టబద్ధమైన బాధ్యతగా పరిగణించబడాలి. లేకపోతే రాజకీయ ప్రకటనలు మాత్రమేగా మిగిలిపోతాయి. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని బలహీనపరుస్తుంది. పెండింగ్ హామీలను ప్రాధాన్యత ఆధారంగా వర్గీకరించాలి. కొన్ని వెంటనే అమలు చేయగలిగేవి, కొన్ని దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమైనవి. విభాగాల మధ్య సమన్వయం పెంచాలి. అమలు స్థితిని క్రమం తప్పకుండా అసెంబ్లీకి, ప్రజలకు నివేదించాలి. పారదర్శకత పెరిగితే నమ్మకం పునరుద్ధరణకు అవకాశం ఉంటుంది.






### వర్షపు నీటిని ఒడిసిపట్టుకోలేమా

వర్షపు నీటిని ఒడిసిపట్టడంలో పాలకుల వైఫల్యం మరొక ఎత్తు. రాజకీయ నాయకులు కేవలం నీటి కేటాయింపులపైనే దృష్టి పెడుతున్నారు తప్ప వస్తున్న వరదను ఎలా నిల్వ చేయాలో ఆలోచించడం లేదు. పొరుగు రాష్ట్రాలపై బురదజల్లే బదులు రాష్ట్రంలోని నీటి వనరులను సద్వినియోగం చేసుకోవడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అత్యవసర పరిస్థితి ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తోంది. బంగాళాఖాతంలో అల్పపీడనాలు లేదా వాయుగుండాలు ఏర్పడినప్పుడు ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం కంటే తెలంగాణలో భారీ వర్షాలు పడటం గమనించదగ్గ విషయం. సముద్రతీరంలో ఉన్న విశాఖపట్నంలో కేవలం ఈదురుగాలులు వీస్తున్నప్పటికీ, హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణలోని అనేక జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రాబోయే రెండు మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే పలు గ్రామాలు, పట్టణాలు నీట మునిగి జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. వర్షాల తీవ్రత కారణంగా హైదరాబాద్ నగరంలో ఐటీ ఉద్యోగులను సాయంత్రం వేళల్లో ఇళ్లకు త్వరగా పంపించివేయాలని పోలీసు కమిషనర్ స్వయంగా విజ్ఞప్తి చేశారు. రాత్రి సమయంలో భారీ వర్షం పడితే మహానగరం మరోసారి నీట మునిగిపోయే ప్రమాదం ఉంది. ఇది హైదరాబాద్ కీర్తిని తగ్గించడం కాదు, ప్రతి వర్షాకాలంలోనూ పునరావృతమవు తున్న చేదు వాస్తవం అని అందరికీ తెలుసు. గట్టిగా వాన పడిన ప్రతిసారీ నగరాలు, పల్లెలు నీట మునుగుతున్నాయే తప్ప ఆ వరద నీటిని ఎక్కడికి మళ్లించి భద్రపరుచుకోవాలో అర్థం కాని దుస్థితి నెలకొంది. తెలంగాణ వ్యాప్తంగా వేలాది ఎకరాల పంట పొలాలు, రోడ్లు జలమయం అవుతున్నా పాలకులకు ఇంకా నీళ్ల కోసం ఆరాటమే మిగులుతోంది. నీటి చుట్టూ రాజకీయాలు చేస్తూనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని నిందించడం రాజకీయ పార్టీలకు పరిపాటిగా మారింది. వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం గురించి ఎవరూ ఆలోచించడం లేదు. పొరుగు రాష్ట్రంపై ఆరోపణలు గుప్పించడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించవచ్చని నాయకులు భావిస్తున్నారు. కానీ ప్రకృతి ఇస్తున్న సంపదను కాపాడుకోవడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పట్టించుకోకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ నిరసనలు కొనసాగుతున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించే బదులు ముంచెత్తుతున్న వరద నీటిని ఎక్కడికక్కడ కాలువలు నిర్మించి రిజర్వాయర్లకు మళ్లించుకునే అద్భుతమైన అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలో కొన్ని ప్రధాన జంక్షన్ల వద్ద వరద నీటిని సేకరించేందుకు భూగర్భ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించిన పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించవచ్చు. వర్షాకాలంలో వృథాగా పోతున్న వేల టీఎంసీల నీటిని ఇలాంటి రిజర్వాయర్లు, స్టోరేజ్ ట్యాంకుల్లోకి మళ్లిస్తే భవిష్యత్తులో సాగునీటి కొరత ఉండదు. ప్రాజెక్టుల నిర్మాణం, కాలువల ఆధునీకరణపై సరైన ప్రణాళిక ఉంటే ప్రతి గొంతుకు నీరు అందుతుంది. కేవలం రాజకీయ మైలేజ్ కోసం నిత్యం ఆంధ్రాను దోషిగా చూపడం మానేసి సొంత రాష్ట్రంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే దిశగా పాలకుల ఆలోచన సాగాలి. వృథాగా పోతున్న వరద నీటిని ఒడిసిపట్టే సమర్థవంతమైన ఇంజనీరింగ్ అడుగులు పడిననాడే రాష్ట్రానికి నిజమైన నీటి భద్రత లభిస్తుంది.

## వన మహోత్సవంలో మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్



**కొడంగల్ జులై 31 ప్రజా జ్యోతి న్యూస్ :** వన మహోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కొడంగల్ పట్టణంలో నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ హెచ్ఎండిఏ చైర్మన్ రోహిన్ రెడ్డి తో కలిసి పాల్గొని ప్రజలకు స్వయంగా మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు, మహిళలు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలను స్వీకరించారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని చైర్మన్ నందరం ప్రశాంత్ తెలిపారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిప్యూటీ డైరెక్టర్ విజయ ప్రసాద్ , ఎఫ్ ఆర్ ఓ సత్యనారాయణమ్మ , ఎఫ్ ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి తో పాటు సంబంధిత శాఖ అధికారులు కడ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ప్రజలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## శిక్షణ తరగతులకు హాజరైన మున్సిపల్ కౌన్సిలర్లు

**పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు**






**కొడంగల్ జులై 31 ప్రజా జ్యోతి న్యూస్ :** జణహీూ హైదరాబాద్ వారు నిర్వహించిన శిక్షణ తరగతులలో మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ ఆదేశాల మేరకు కొడంగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ , కౌన్సిల్ సభ్యులు బత్తుల అనిత నరసింహ, కుష గారి రాజశేఖర్, గోల్ల లక్ష్మమ్మ బుగ్గప్ప ,హమీద్, సావిత్రమ్మ , మరియు కో ఆప్షన్ మెంబర్లు షరీఫా బేగం, రమేష్ బాబు , మునీర్ బాయ్ తదితరులు హైదరాబాదులో నిర్వహించిన శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. వైస్ చైర్మన్ శంకర్ నాయక్ మాట్లాడుతూ శిక్షణ తరగతులలో మున్సిపల్ పాలన , పట్టణాభివృద్ధి , నాయకత్వ వికాసం , టౌన్ ప్లానింగ్, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారని తెలిపారు.

## బషీరాబాద్ మండల ఉపసర్పంచుల ఫోరం కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా రవీందర్, ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య ఎన్నిక**



**బషీరాబాద్, జులై 31 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల ఉపసర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షుడిగా దామర్‌చేడ్ గ్రామానికి చెందిన రవీందర్, ఉపాధ్యక్షులుగా ఎక్మాయి గ్రామానికి చెందిన వెంకటయ్య, మాణిక్యప్ప, రేణుక--రమేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి కాశీం పాషావర్కింగ్ ప్రెసిడెంట్‌గా జనార్దన్, మహేష్ కోశాధికారిగా సతీష్, ఉమ్మడి కార్యదర్శులుగా కిష్టప్ప, రాధ, మొగులప్పలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ మండలంలోని ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, గ్రామాల అభివృద్ధి కోసం అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని తెలిపారు. ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ఒక వైపు రాయలసీమ... మరో వైపు ఉత్తరాంధ్ర...

## అంతు చిక్కని జగన్ వ్యూహం

**విజయవాడ :** ప్రాంతీయ సెంటిమెంట్లను రగిల్చి రాజకీయ ప్రయోజనం పొందాలనుకోవడం ప్రజాస్వామ్యంలో కొత్తేమీ కాదు. అయితే, ఒకే రాజకీయాధికారం కోసం ఒకే పార్టీ ఒకే సమయంలో వేర్వేరు ప్రాంతాల్లో భిన్నమైన, వివాదాస్పదమైన డిమాండ్లను తెరపైకి తెచ్చే వ్యూహాలు అరుదుగా కనిపిస్తాయి. వైఎస్సార్‌సీపీ ప్రస్తుతం అమలు చేస్తున్నట్లుగా భావిస్తున్న వ్యూహం సరిగ్గా ఈ తరహాకే చెందినది. ఒకవైపు రాయలసీమ అన్యాయం పేరుతో ప్రత్యేక రాష్ట్ర హోదా అనే నినాదాలను సజ్జల రామకృష్ణారెడ్డి వంటి నేతల ద్వారా ప్రోత్సహిస్తూ, మరోవైపు ఉత్తరాంధ్రలో ధర్మాన ప్రసాదరావు వంటి సీనియర్ నేతలతో ప్రత్యేక ఉత్తరాంధ్ర సెంటిమెంట్‌ను రగిలించే ప్రయత్నాలు చేస్తున్నారు.ప్రజల వాస్తవ అవసరాలు, వారి ఆలోచనా ధోరణితో సంబంధం లేకుండా కేవలం సొంత మీడియా, సోషల్ మీడియా నెట్‌వర్క్‌ల ద్వారా తమ అభిప్రాయాలను ప్రజలపై రుద్దవచ్చన్న ధీమా ఈ తరహా వ్యూహాలకు మూలధనం. సమాజంలో ప్రాంతీయ అసమానతలు ఉన్నప్పుడు వాటిని పరిష్కరించే సమగ్ర ప్రణాళికలు రూపొందించడం బాధ్యతాయుతమైన రాజకీయం అవుతుంది. కానీ, ప్రాంతాల మధ్య వైషమ్యాలను రగిల్చడం పొలిటికల్ ప్రాక్సీ డ్రామాను తలపిస్తోంది. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేస్తే తమకు రాజకీయంగా మేలు అనుకుంటున్నారు.ఈ తరహా ప్రాంతీయ విద్వేష వ్యూహం రాజకీయంగా తగలబెట్టేలా మారే ముప్పు ఎక్కువ. 2019–2024 మధ్య కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రాజధానుల ప్రయోగం దీనికి ప్రత్యక్ష నిదర్శనం. పరిపాలనా వికేంద్రీకరణ అనే ఆకర్షణీయమైన పదబంధం వెనుక అమరావతి, విశాఖపట్నం, కర్నూలు ప్రాంతాల మధ్య ప్రాంతీయ విభజనలను రగిల్చారనే భావన ప్రజల్లో బలంగా నాటుకుంది. ఫలితంగా, ఏ ఒక్క ప్రాంతంలోనూ వైఎస్సార్‌సీపీకి స్పష్టమైన విశ్వసనీయత దక్కకపోగా, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది.ఒకసారి దెబ్బతిన్న వ్యూహాన్నే మళ్లీ కొత్త సీసాలో పాత మద్యంలా మార్చి ప్రయోగించడం పార్టీ భవిష్యత్తుకే ప్రమాదకరం. తమపై తామే పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకోవడం లాంటి ఈ తీరు వల్ల గతంలో వచ్చిన చేదు అనుభవాల నుంచి నాయకత్వం పాఠాలు నేర్చుకోలేదనే సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది. మూడు రాజధానుల అంశంపై ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఇప్పటికే రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లగా, ఇప్పుడు మళ్లీ రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ఉద్యమాల పేరుతో ప్రాంతీయ కార్డ్‌ను ఉపయోగిస్తే మిగిలిన కొద్దిపాటి రాజకీయ స్థానం కూడా కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉంది. ఇప్పుడు ఓటర్లు వైరల్ కంటెంట్‌కే పరిమితం కావడం లేదు.. గందరగోళం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనుకునే వ్యూహాలు సుదీర్ఘకాలంలో వికటిస్తాయి. సెంటిమెంట్ రాజకీయాల కంటే అభివృద్ధి, ఆర్థిక పురోగతి, స్పష్టమైన భవిష్యత్తు ప్రణాళికలకే ప్రజలు ప్రాధాన్యమిస్తున్న తరుణంలో, ప్రాంతాల మధ్య విద్వేషాలను ప్రోత్సహించే విధానం వైఎస్సార్‌సీపీని మరింత రాజకీయంగా ఒంటరిని చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

## రేవంత్ లో ఫైర్ తగ్గుతుందా...

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శైలి అనగానే ఎవరికైనా గుర్తొచ్చేది ఆయన దూకుడు, ప్రత్యర్థులపై విరుచుకుపడే నిరంతర ఎదురుదాడి. విపక్ష హోదాలో ఉన్నా, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నా ఆయన వైఖరి ఎప్పుడూ ఆఫెన్సివ్‌గానే ఉండేది. అయితే, ఇటీవల సొంత నియోజకవర్గం కొడంగల్ సమావేశాల్లోనూ, ఇతర బహిరంగ వేదికలపైనా ఆయన మాట్లాడిన మాటలు రాజకీయ వర్గాల్లో సరికొత్త చర్చకు తెరలేపాయి. కొడంగల్ సహా పలు సభల్లో తనపై కుట్రలు చేస్తున్నారని అంటున్నారు. విపక్షాలు నన్ను పని చేసుకోనివ్వాలి.. నా గొంతు నొక్కాలని చూస్తున్నారు అంటూ సీఎం చేసిన వ్యాఖ్యలు ఆయన నిరంతర ఫైరింగ్ టోన్‌కు భిన్నంగా, ఒక రకమైన ఆవేదనను లేదా ఆత్మరక్షణ ధోరణిని ప్రతిబింబిస్తున్నాయనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ మార్పు వెనుక ఉన్న ప్రధాన కారణాలను పరిశీలిస్తే.. పరిపాలనలో ఎదురవుతున్న క్షేత్రస్థాయి సవాళ్లే మొదటిది. ఎన్నికల హామీలుగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో నెరవేర్చడంలో ఎదురవుతున్న ఆర్థిక పరిమితులు, ఉపాధి హామీలు, పింఛన్ల పంపిణీపై విపక్షాల నుంచి వస్తున్న నిరంతర ఒత్తిడి ఒకవైపు కాగా హైడ్రా సృష్టించిన కలకలం, ప్రభుత్వాన్ని కొంత రక్షణత్మక వైఖరిలోకి నెట్టాయి. గడిచిన ఎనిమిది–తొమ్మిది నెలల పాలనలో ఊహించిన వేగంతో ప్రాజెక్టులు ముందుకు సాగకపోవడం, అనుకున్న స్థాయిలో నిధుల సమీకరణ కాకపోవడం వల్ల వచ్చిన అసంతృప్తి రేవంత్ రెడ్డి స్పీచ్‌లలో ప్రతిబింబిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.మరోవైపు, కొడంగల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఫార్మా సిటీ నిరసనలపై ప్రతిపక్షాలైన బిఆర్ఎస్ , బిజెపి సంయుక్తంగా తన రాజకీయ పునాదినే దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నాయని సీఎం బహిరంగంగా ఆరోపించడం ఆయనలోని రాజకీయ భయాన్ని స్పష్టం చేస్తోందని విపక్ష నేతలంటున్నారు. తన సొంత నియోజకవర్గంలోనే ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని, తన పట్టును బలహీనపరిచేందుకు విపక్షాలు ఏకమవుతున్నాయని పదేపదే అనడం పార్టీ నేతలకు కూడా ఇబ్బందికరంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమీకరణలు కూడా రేవంత్ శైలిని ప్రభావితం చేస్తున్నాయి. ఒకవైపు ఢిల్లీ అధిష్టానం నిర్ణయాలపై ఆధారపడటం, మరోవైపు మంత్రివర్గంలోని సీనియర్ నేతల వైఖరి, అసంతృప్తుల సమన్వయం వంటి అంశాలు ఆయన స్వేచ్ఛాయుత నిర్ణయాధికారానికి అడ్డుకట్ట వేస్తున్నాయి. గతంలో ఫైర్ బ్రాండ్ నాయకుడిగా విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి అనే రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉండటం వల్ల వ్యాఖ్యల్లో కొంత సంయమనం వహించాల్సి రావడం సహజమే అయినా.. నన్ను పని చేసుకోనివ్వడం లేదు అనే రక్షణాత్మక ధోరణి ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతోంది.రేవంత్ రెడ్డి మాటల్లో కనిపిస్తున్న ఈ హెచ్చుతగ్గులు కేవలం పాలనాపరమైన ఒత్తిడి వల్ల వచ్చినవి కావు. గ్రేటర్ ఎన్నికలు, కొడంగల్‌లో పట్టు నిలుపుకోవడం, విపక్షాల ఐక్య దాడిని తిప్పికొట్టే క్రమంలో ఆయన అమల్లోకి తెచ్చిన సెంటిమెంట్ కార్డ్ కూడా కావచ్చు. అయితే, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నాయకుడు ఆవేదన వ్యక్తపరిస్తే అది బలహీనతగా ప్రచారమయ్యే ప్రమాదం ఉంది కాబట్టి, రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి తిరిగి తన మార్క్ ఆఫెన్సివ్ డెవలప్‌మెంట్ ఎజెండాతో ముందుకు వస్తారా లేక ఈ పొలిటికల్ అప్రమత్తతలోనే కొనసాగుతారా అనేది వేచి చూడాలి.

## కేటీఆర్ హస్తిన పర్యటనల వెనుక...

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరసగా ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు. కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. విపక్షంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇటీవల హస్తిన బాట పట్టడం ఒకింత రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది. అధికార పక్షంలో ఉన్న వారు సహజంగా హస్తినకు వెళ్లి కేంద్ర మంత్రులను కలసి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి చర్చించడం ఎక్కడైనా జరుగుతుంది. కానీ తెలంగాణలో మాత్రం కేటీఆర్ ఇటీవల కాలంలో వరసగా ఢిల్లీకి వెళుతూ కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర ప్రయోజనాలపై చర్చించడం హాట్ టాపిక్ గా మారింది. ఒక రకంగా రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఇదొక రకమైన సవాల్ విసురుతున్నట్లే అనుకోవాల్సి ఉంటుంది... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనలు రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి. కొన్నిరోజుల క్రితం కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి ఆదిలాబాద్ లో సీసీఐ ఏర్పాటుకు ప్రయత్నించారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కర్మాగారాన్ని పునరుద్ధరించాలని కోరుతూ బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈనెల 1వతేదీన కేటీఆర్ నేతృత్వంలోని బృందం ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసింది. రెండు వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం కూడా చర్చనీయాంశంగా మారింది. తాజాగా మరోసారి ఢిల్లీకి వెళ్లి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కేటీఆర్ కలిశారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు, ఐటీ విస్తరణ మరియు జాతీయ రాజకీయ వ్యూహాలపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపినట్లు వార్తలు వచ్చాయి. ఆర్ ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి సిరిసిల్ల రైల్వే ప్రాజెక్టుతో పాటు తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న పలు రైల్వే పనులపై చర్చించారు. రాష్ట్రంలో కొత్త ఐటీ సంస్థల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన గురించి కేంద్ర పెద్దలతో మాట్లాడారు.

## ఘనంగా పదవి విరమణ వేడుకలు

-జూనియర్ కళాశాల ఉద్యోగి మల్లినాథప్ప సేవలు మరువలేము

-ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందజేసిన చైర్పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి




**తాండూరు జులై 31 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించిన సీనియర్ లెక్చరర్ మల్లి నాథప్ప పదవి విరమణ పొందడం బాధాకరమైనప్పటికీ ఉద్యోగరీత్యా పదవి విరమణ తప్పదని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు గుర్తు చేశారు. శుక్రవారం రోజు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన బి. మల్లినాథప్ప పదవీ విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించడంలో అందరి ఆప్యాయతలు అనురాగాలు ఉన్నాయని చెప్పారు.విద్యారంగంలో 35 సంవత్సరాల విశిష్ట సేవలను అందించి అంకితభావం, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల చూపిన సేవాభావం చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతర ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో స్థానిక ప్రజాప్రతినిధులు అధిపతులు కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సొంత వ్యక్తిని కోల్పోయినంత వేదన

సుదర్శన్ రెడ్డి మృతి పై డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 31(ప్రజా జ్యోతి):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సుదర్శన్ రెడ్డి మృతి తనకు సొంత వ్యక్తిని కోల్పోయినంత బాధను కలిగించిందని డాక్టర్ ఆనంద్ తెలిపారు. నిరాడంబర జీవనశైలి, ముక్కుసూటి వ్యక్తిత్వం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉండే ప్రజానాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తామిద్దరూ ఐదు సంవత్సరాల పాటు ఎమ్మెల్యేలుగా కలిసి పనిచేసిన సందర్భాలను ఆయన స్మరించుకున్నారు. ఆ కాలంలో అనేక ప్రజా సమస్యలపై కలిసి పనిచేసి ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కిందన్నారు. అధికారిక పర్యటనలో భాగంగా అమెరికాకు కలిసి వెళ్లిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన సరళత, నిబద్ధత, ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావాన్ని దగ్గరగా చూసే అవకాశం లభించిందని చెప్పారు. ఇలాంటి గొప్ప ఉద్యమకారుడిని, నిజాయితీ గల నాయకుడిని, ఆత్మీయ మిత్రుడిని కోల్పోవడం తీరని లోటుగా మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుదర్శన్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, అనుచరులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## ప్రతి మండలంలో 1000 ఎకరాల ఆయిల్ పామ్ లక్ష్యం

కలెక్టర్ దీపక్ తివారీ

**వికారాబాద్ ప్రతినిధి, జులై 31(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా, పరిగి మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ తోటను జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ గురువారం సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయిల్ పామ్ తోటలో అంతర పంటలుగా సాగు చేస్తున్న కూరగాయలను పరిశీలించిన కలెక్టర్, ప్రారంభ సంవత్సరాల్లో అంతర పంటలు రైతులకు అదనపు ఆదాయం అందిస్తాయని తెలిపారు. రైతులు పండించే కూరగాయలకు మార్కెట్ కల్పించేందుకు హరే కృష్ణ ట్రస్ట్ ద్వారా మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి మండలంలో 1000 ఎకరాల లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు గ్రామాల వారీగా రైతులను చైతన్యపరచాలని ఆదేశించారు. హకీంపేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభమైతే జిల్లా రైతులకు భారీగా లాభం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు పండించిన ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లను సమీపంలోనే విక్రయించే అవకాశం ఉండటంతో రవాణా ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ దీర్ఘకాలికంగా అధిక ఆదాయం అందించే వాణిజ్య పంటగా పేర్కొంటూ, ప్రభుత్వం అందిస్తున్న మొక్కలు, డ్రిప్ సౌకర్యం, సాంకేతిక సహాయం వంటి అవకాశాలను రైతులు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## అమెరికా పర్యటనలో తెలంగాణ మంత్రుల బృందంతో ఎమ్మెల్యే

వైన్ టూరిజం పర్యాటక అభివృద్ధిపై అధ్యయనం

తాండూరు జులై 31 ప్రజా జ్యోతి :- అమెరికా పర్యటనలో భాగంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బృందం వర్జీనియా రాష్ట్రంలోని ప్రముఖ స్టోన్ టవర్ వైనరీని సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లు పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ వైనరీ నిర్వహణ విధానాన్ని, వైన్ తయారీ ప్రక్రియలను, అక్కడి పర్యాటక అభివృద్ధి నమూనాలను సమగ్రంగా పరిశీలించారు. వైనరీతో పాటు పర్యాటక రంగాన్ని ఎలా అనుసంధానం చేస్తున్నారో, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఎలా ఉపయోగపడుతుందో అక్కడి అధికారులతో చర్చించారు. వైన్ టూరిజం ద్వారా తెలంగాణలో పర్యాటకాన్ని పెంపొందించే అవకాశాలపై కూడ అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుతం చేపట్టిన పర్యటన రాష్ట్రం లో ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను అధ్యయనం చేసి అమలు చేస్తామని తెలిపారు. వైనరీ నిర్వహణలో సాంకేతికత పరిజ్ఞానం ఏ మేరకు ఉపయోగపడుతుంది, మార్కెటింగ్ వ్యూహాలు, ఉపాధి అవకాశాల గురించి కూడా బృందం వివరాలు సేకరించినట్లు తెలుస్తుంది.



## మన చంద్ర ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు సేవా కార్యక్రమాలు.

మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్. ఏ చంద్రప్రియ.

**మోమిన్ పేట, జూలై 31 (ప్రజా జ్యోతి)** మన చంద్ర ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో నిరుపేదలైన మహిళలకు నిరుపేదలకు, గర్భిణీ స్త్రీ, విద్యార్థులకు, ఉచిత వైద్య శిబిరాలు, వంటి సేవా కార్యక్రమాలకు నిర్వహిస్తామని, మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ మాజీ మంత్రి డాక్టర్ ఎం, చంద్రశేఖర్ కూతురు డాక్టర్ చంద్రప్రియ అన్నారు. శుక్రవారం మోరంగ్ పల్లి గ్రామంలో అంబేద్కర్ పూలమాల వేసి, అనంతరం పులిగారి వెంకటయ్య ఆధ్వర్యంలో యువకులు గ్రామ పెద్దలు, చంద్రప్రియను, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలకు మహిళలకు, రోగులకు, గర్భిణీలకు, విద్యార్థులకు అవసరమైనటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, చెప్పారు. మాజీ మంత్రి చంద్రశేఖర్ కూతురు ను, నియోజకవర్గ పరిధిలోని గ్రామ గ్రామాన పర్యటించి ప్రజల యొక్క తెలుసుకొని మన చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం సేవ ఫౌండేషన్ సభ్యులు, బుధరపు బుచ్చిరెడ్డి, పులిగారి వెంకటయ్య, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే నెల 8న చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

-ఎం ఎస్ పి జాతీయ మహాసభలు



**తాండూరు జులై 31 ప్రజా జ్యోతి:-** వచ్చేనెల సెప్టెంబర్ 8న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ శివాజీ రావణ్ పిలుపు నిచ్చారు.శుక్రవారం రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పారామెడికల్ కళాశాలలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు కె మహేంద్ర మాదిగ, ఉపాధ్యక్షుడుగా కె మణికాం త్,ప్రధాన కార్యదర్శిగా టి మధులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.అనంతరం జిల్లా కన్వీనర్ శివాజీ రావణ్, మండల కన్వీనర్లు వెంకట్ మాదిగ, భరత్ మాదిగలు మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యల సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షు డు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృ ష్ణమాదిగ నాయకత్వంలో సెప్టెంబర్ 8న హైదరాబాద్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. హైదరాబాద్ లో నిర్వహించబోయే మాదిగ విద్యార్థుల మహా సభను విజయవంతం చేసేందుకు విద్యార్థులు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కన్వీనర్ వెంకట్ మాదిగ, యాలాల్ మండల కన్వీనర్ భరత్ మాదిగ,శేఖర్ మాదిగ, విద్యార్థులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయండి.

బహదూర్పుర ఎమ్మెల్యే మహమ్మద్ ముబిన్.




**మోమిన్ పేట, జూలై 31. (ప్రజా జ్యోతి )** ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకుని ఓటు హక్కును పొందాలని బహదూర్పుర ఎంఐఎం ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్ అన్నారు. అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాను ప్రకారంశుక్రవారం మోమిన్ పేట మండల కేంద్రంలో రాత్రిఎంఐఎం నాయకులు, కార్యకర్తలతోకలిసి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఎలా కొనసాగుతుంది, ఇప్పటివరకు ఎంతవరకు వచ్చిందని మోమిన్పేట మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షులు మేరాజ్ ను అడిగి ఆయన తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో తమ ఓటు హక్కు ను నమోదు చేయించుకోవాలన్నా రు. ఎస్సై ఆర్ ప్రక్రియ గడువు లు దగ్గర పడుతుందని, ఇంకా నమోదు చేసుకొని వారు నమోదు చేయించే బాధ్యత ఎంఐఎం కార్యకర్తలపై ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం మండల పార్టీ అధ్యక్షులు మేరాజ్, నాయకులు, ఇనాయత్, బాబా, ఏ రాజ్, షా నవాజ్, మొయిన్, జావీద్, ఖాజ, తదితరులు ఉన్నారు.

## 16 అడుగులకే గణేశుడి ప్రతిమలు

## పోలీస్ శాఖ వార్నింగ్

**హైదరాబాద్ :** వినాయక నవరాత్రోత్సవాల నేపథ్యంలో గణేశ్ విగ్రహాల తయారీదారులకు సీపీ సజ్జనార్ కీలక సూచనలు జారీ చేశారు. విగ్రహాల గరిష్ట ఎత్తు 16 అడుగులకు మించకూడదని.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని, రవాణా సమయంలో భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని.. ఈ సారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సీపీ సజ్జనార్ హితవు పలికారు.